జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 347 | హైదరాబాద్, మార్చి 09 గురువారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## ఢిల్లీ లిక్కర్ స్కాం...లో ఈడి నోటీసులు

# కవిత అరెస్ట్ తప్పదా?



ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఎమ్మెల్సీ కవిత పేరును పదే పదే ప్రస్తావిస్తూ వస్తోంది దర్యాప్తు సంస్థ ఈడీ. సీబీఐ కూడా కోర్టుకు ప్రొడ్యూస్? చేసిన పలు చార్జీషీట్లలో కవిత పేరును పొందుపరిచింది. దీనికంతటికీ రాజకీయ కారణాలే అన్నది తెలుస్తోంది. కేంద్ర దర్యాప్తు సంస్థలను తమ చెప్పుచేతల్లో పెట్టుకుని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆడుతున్న నాటకంగా అందరూ భావిస్తున్నారు. అయితే.. రామచంద్ర పిళ్లై అరెస్టు తర్వాత ఈడీ దూకుడు పెంచింది. కవితకు నోటీసులు జారీ చేసింది. ఇక అరెస్టు ఖాయం అంటూ తెలంగాణ బీజేపీ నేత లు ఒకరి తర్వాత ఒకరు చెబుతుండడంతో వీరికి ముందే సమా చారం ఎట్లా అందుతుంది? ఇది నిజమేనా అన్న ప్రశ్న చాలామంది నుంచి వినిపిస్తోంది.

ఢిల్లీ లిక్కర్ పాలసీ వ్యవహారంలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ కూతురు, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. మార్చి 9 గురువారం విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. లిక్కర్ పాలసీ వ్యవహారంలో మంగళవారం అరుణ్ రామచంద్ర పిళ్ళ అరెస్టయిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కవిత పేరు మరోసారి తెరపైకి వచ్చింది. లిక్కర్ స్కామ్‌లో 11 మంది అరెస్ట్ అయ్యారు.ఎమ్మెల్సీ కవితకు పిళ్ళ బినామీ అని ఈడీ రిమాండ్ రిపోర్ట్‌లో పేర్కొంది. పిళ్ళ తాను కవిత ప్రతినిధినని దర్యాప్తులో వాంగ్మూలం ఇచ్చినట్లు పేర్కొన్నారు.

(మిగతా 2లో..)

# నేడు కేబినెట్ భేటీ..



**కవిత ఈడీ విచారణపై చర్చ..?**

హైదరాబాద్ :ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు, ఈడీ ఎదుట హాజరు నేపథ్యంలో మార్చి 9న తెలంగాణ కేబినెట్ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. మార్చి 9న మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ప్రగతిభవన్‌లో తెలంగాణ కేబినెట్ భేటీ కానుంది. ఈ భేటీలో కీలక అంశాలపై చర్చించి మంత్రి వర్గం నిర్ణయం తీసుకోనుంది.

**ఈడీ నోటీసులపై చర్చ..?**

కేబినెట్ భేటీలో ముఖ్యంగా కవిత ఈడీ విచారణపై చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కవిత అరెస్టయితే ఏవిధంగా వ్యవహరించాలనే అంశంపై చర్చించనున్నట్లు సమాచారం. అటు గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్న బిల్లుల గురించి ప్రస్తావన వచ్చేఅవకాశం ఉంది.

**రూ. 3 లక్షల ఆర్థిక సాయం..**

సొంత స్థలాలు ఉండి....ఇండ్లు నిర్మించుకునేవారికి రూ. 3 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించి విధి విధానాలపై కేబినెట్ చర్చించనుంది. అటు ఇళ్ల స్థలాలకు పట్టాల పంపిణీకి సంబంధించి మంత్రి కేటీఆర్ నేతృత్వంలో మంత్రివర్గం ఉపసంఘం సమావేశమై ఇప్పటికే చర్చించింది. అవసరమైన చోట ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంపైనా సమావేశంలో మంత్రులు చర్చించనున్నారు.

## మొన్నటి దాకా వన్ నేషన్ వన్ రేషన్.. ఇప్పుడు వన్ నేషన్ వన్ ఫ్రెండ్..

# మోదీపై కేటీఆర్ సెటైర్లు..!



హైదరాబాద్: నరేంద్ర మోదీ ప్రియమైన ప్రధాని కాదని.. పిరమైన ప్రధాని అంటూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సెటైర్లు వేశారు. తొర్రూరు సభలో మంత్రి కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. 'రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా పని చేసేవారెవరైనా చెప్పమంటే రెండు గంటలు చెప్పేదమ్ముంది మాకు. ఏ ఊరికి వెళ్లినా ఏం చేశామో చూపెట్టేందుకు సాక్ష్యాలు ఉన్నయ్. కండ్ల ముందర కనిపించే సౌలత్‌లు ఉన్నయ్. మనతో పాటే కేంద్రంలో అక్కడో ప్రభుత్వం వచ్చింది నరేంద్ర మోదీ నాయకత్వంలో.. ఇవాళ తెలంగాణ ఏ మున్సిపాలిటీలో ఏం చేశామ్.. ఏ ఊళ్లో ఏం చేశామ్.. ఏ కులానికి, ఏ మతానికి, విద్యార్థులకు, రైతులకు ఏం చేశామ్.. చెప్పమంటే చెప్పే సత్తా మాకుంది.

మరి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ప్రధాని, ఆయన పార్టీకి, నేతలకు సత్తా ఉండాలి కదా? తెలంగాణ ఆడబిడ్డలకు ఏం చేశారు? తెలంగాణ గిరిజనులకు ఏం చేశారు? తెలంగాణ రైతులకు ఏం చేశారు? తెలంగాణలోని ఏ వర్గానికి ఏం చేశారో చెప్పే సత్తా వారికి ఉన్నదా? వరంగల్‌కు వచ్చిన సమయంలో ప్రధాని అందరు జన్‌ధన్ ఖాతాలు తెరిస్తే (మిగతా 2లో..)

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

# తెలంగాణ మహిళలకు మూడు కానుకలు



కరీంనగర్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ అక్కాచెల్లెళ్లకు మూడు కానుకలను అందించారని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఒకటి ఆరోగ్య మహిళ, రెండోది న్యూట్రిషన్ కిట్స్, మూడోది రూ. 750 కోట్ల వడ్డీ లేని రుణాలు అని మంత్రి స్పష్టం చేశారు. కరీంనగర్ వేదికగా ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం, పట్టణంలోని మార్క్‌ఫెడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి హరీశ్ రావు ప్రసంగించారు.

**ఆరోగ్య మహిళ..**

మహిళలు ఎంతో మంది అనారోగ్యంతో బాధపడుతున్నారు. వాటికి పరిష్కారంగా ఆరోగ్య మహిళ ప్రారంభించాం అని మంత్రి తెలిపారు. క్యాన్సర్, రక్త హీనత, గర్భసంచి, అధిక బరువు, పోషకాహార లోపం వంటి సమస్యలతో బాధపడుతున్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు, అవగాహన లేక, (మిగతా 2లో..)

## సీజనల్ ఫ్రూట్స్ పేరుతో రసాయనాలు కలిపిన పండ్ల అమ్మకం



హైదరాబాద్ :సీజనల్ ఫ్రూట్స్ పేరుతో వ్యాపారం నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అమీషా ఫుడ్ కంపెనీని జీహెచ్ఎంసీ అధికారులు సీజ్ చేశారు. హైదరాబాద్ శేరిలింగంపల్లి హుడా ట్రేడ్ సెంటర్?లోని అమీషా ఫుడ్ మేకింగ్? కంపెనీపై జీహెచ్ఎంసీ అధికారుల దాడులు చేశారు. స్థానికుల సమాచారంతో రంగంలోకి దిగిన అధికారులు..సీజనల్ ఫ్రూట్స్ పేరుతో ఐస్ క్రీమ్, ఇతర మీట్ ప్రొడక్ట్స్ తయారు చేస్తున్నట్లు గురించారు. 24 గంటల్లోనే కాయలు పండుగా మారడానికి ఉపయోగిస్తున్న ఇథనాల్, ఇతర కెమికల్స్?ను ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. పోర్క్ మీట్, ఐస్ క్రీమ్స్, ఇతర ప్రొడక్టులను సీజ్ చేశారు. భారీ ఎత్తున ఇథనాల్, స్పిరిట్, కెమికల్స్ స్వాధీనం చేస్నుకన్నారు. యాజమాన్యంపై కేసులు నమోదు చేసి వారిని అరెస్ట్ చేశారు. ఇథనాల్, ఇతర కెమికల్స్ ఉపయోగించి తయారు చేస్తున్న ఫ్రూట్స్, పోర్క్ మీట్, ఇతర ప్రొడక్టులను మన దేశంతో పాటు, శ్రీలంక, జాంబియా, ఆస్ట్రేలియా దేశాలకు సరఫరా చేస్తున్నారు. ఇవి కుళ్లిపోకుండా ఉండేందుకు ఇథనాల్, ఇతర కెమికల్స్ వాడుతున్నారు. లోకల్?గా ఓ షెటర్?లో తయారు చేసిన ఆన్ లైన్?లో అమ్ముతున్నారు. వ్యాక్యూమ్ ప్యాక్ లు లేకుండా కనీస ప్రమాణాలు పాటించకుండా తయారు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్?కు చెందిన అమీషా ఫుడ్స్ యజమాని నగరంలో ఈ దందా నిర్వహిస్తున్నారు.

## ప్రీతి కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్



మహబుబాబాద్ : ఇటీవల మృతి చెందిన డాక్టర్ ప్రీతి కుటుంబాన్ని మంత్రి కేటీఆర్ పరామర్శించి, ఓదార్చారు. ప్రీతి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలిపారు. మహబుబాబాద్ జిల్లా తొర్రూరులో మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రీతి కుటుంబాన్ని కలిశారు. ప్రీతి మృతి అత్యంత బాధాకరమన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్‌లో జరగకుండా, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుందని చెప్పారు. దోషులు ఎవరైనా సరే.. వదిలేది లేదు.. కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రీతి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.

ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com
ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి
బహుజన మిత్రులారా!
జై భీమ్
భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,ఫూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేద్కర్గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.
సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.
ప్రధాన ఆశయాలు
సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..
1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2.మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3.ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5.డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6.సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.
ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...
కమిటీల నిర్మాణం
రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

# మోదీపై కేటీఆర్ సెటైర్లు..!

(మొదటిపేజీ తరువాయి)

ధనాధన్ రూ. 15లక్షలు వేస్తామని చెప్పారని, మరి అందరికి రూ. 15లక్షలు వచ్చాయా? మరి కేసీఆర్ ఇచ్చిన రైతుబంధు వచ్చిందా? నాకు ఓటేస్తే ప్రధాని అయ్యాక ఐదారేళ్లలోనే రైతుల ఆదాయం డబుల్ చేస్తా? అన్నడు.. మరి రైతుల ఆదాయం డబుల్ అయ్యిందా? నిన్నగాక మొన్న ఓ టమాట రైతు దిగుబడి అమ్మితే అంతాపోంగా రూ. 2 లాభం వచ్చింది' అని తెలిపారు.

**ఏం చేశావయ్యా మోదీ ఎనిమిదేళ్లలో అంటే..**

'స్విస్ బ్యాంకుల్లోని నల్లధనం తెచ్చి పేదలకు పంచుతానని మోదీ చెప్పారని, మరి పంచాడా? రూ. 15లక్షలు ఎవరి ఖాతాలో పడ్డయ్ ? 'ఈ పైసలన్నీ ఆయన దోస్తు ఖాతాలో వేసిండు. అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. వన్ నేషన్ వన్ రేషన్, వన్ నేషన్.. వన్ ట్యాక్ అన్నడు.. ఇప్పుడు కొత్తగా వన్ నేషన్ వన్ ఫ్రెండ్ తీసుకువచ్చిండు. మొత్తం దోస్తుకు దోచిపెడుతున్నడు. శ్రీలంకకుపోయి పైరవీలు చేసి వాళ్ల దోస్తుకు ప్రాజెక్టు ఇవ్వాలని చెప్పి.. గవర్నమెంట్ అని నమ్మబలికి అదానీకి రూ. 6వేలకోట్లు ఇచ్చుడు.. అందులో నుంచి బీజేపీలోకి తెచ్చుకునుడు. ఆ దొంగ సొమ్ముతోని బీజేపీ ఎమ్మెల్యేలు కొనుడు, ప్రభుత్వాలను కూల్చడం, పార్టీలను చీలుస్తున్నది. ఇదీ మోదీ నీతి. ఏం చేశావయ్యా మోదీ ఎనిమిదేళ్లలో అంటే.. చెప్పేందుకు ఏం లేదు. ఆకాశంలో అప్పులున్నయ్. మోదీ వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్ ధర రూ. 400 ఉండే, ఇవాళ్ల రూ. 1200కు చేరింది. ఆయన దేశంలో ఉన్నవారంతా పిచ్చొళ్లు అనుకుంటున్నడు. రూ. 400 సిలిండర్‌ను రూ. 1200 చేసినా నాకు కర్రుకాల్చి వాత పెడుతలేరు.. రూ. 400 నుంచి రూ. 4వేలు చేసినా నన్ను ఏం చేయలేరు.. వీళ్లతోని ఏం కాదు అని అనుకుంటున్నరు' అని విమర్శించారు.

**ఖాజీపేట కోచ్ ఫ్యాక్టరీని గుజరాత్‌కు తీసుకుపోయిండు..**

'ఖాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ పెడుతామని చెప్పి.. గుజరాత్‌కు తీసుకుపోయిండు. గుజరాత్‌లో రూ. 20వేలకోట్లతో కోచ్ ఫ్యాక్టరీ పెట్టుకుంటున్నడు. బయ్యారం ఉక్కు కర్మాగారం పెడుతామని చెప్పి మాట ఇచ్చి పెట్టారా? ములుగులో ట్రైబల్ యూనివర్సిటీ పెడుతామని పెట్టిండా? ఆలోచన చేయాలి. కేవలం హిందూ, ముస్లింల పంచాయితీలు పెట్టిండు. మతపరమైన మంటలు పెట్టి పనికిరాని పంచాయితీలు పెట్టి, మాటలు చెప్పి ఓట్లు వేయించుకోవడం తప్ప చేసిన ఒక్క పని లేదు. సిలిండర్ ధర పెంచినోడు.

రూ. 70 పెట్రోల్‌ను రూ. 110 చేసి పప్పు, ఉప్పు, నూనె, నెయ్యి అన్నింటిని పిరం చేసిండు. మోదీ ప్రియమైన ప్రధాని కాదు.. పిరమైన ప్రధానమంత్రి. ఇవాళ ఏదీ ముట్టుకున్నా సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయింది అంటే కేవలం దుర్మార్గమైన కేంద్రం, ప్రధాని వల్ల. ఇవాళ కేసీఆర్ నాయకత్వంలో బ్రహ్మాండంగా పుట్టిన బిడ్డ నుంచి ముదుసలి వరకు అందరికీ ఏదో ఒక కార్యక్రమం ప్రభుత్వం అమలు చేస్తున్నది. గతంలో నేను రానుబిడ్డో సర్కారు దవాఖానకు సినిమాల్లో పాటలు రాసుకున్నరు. ఇవాళ నేను సర్కారు దవాఖానకే పోతా.. అక్కడ ప్రసూతి అయితేనే మేనమామ కేసీఆర్ ఇచ్చే కేసీఆర్ కిట్ వస్తది అనే పరిస్థితి వచ్చింది' అన్నారు.

## తెలంగాణ మహిళలకు మూడు కానుకలు

(మొదటిపేజీ తరువాయి)

సమస్య ఉన్నా ఇతరులకు చెప్పలేక మీకు మీరే బాధపడుతుంటారు. ఈ క్రమంలో మహిళల సమస్యలను పరిష్కరించేందుకే ఆరోగ్య మహిళ ప్రారంభించామని తెలిపారు. 8 రకాల ఆరోగ్య సమస్యలకు ఆరోగ్య మహిళ ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. పరీక్షలు చేస్తారు, మందులు, వైద్యం అందిస్తారు. వ్యాధి తీవ్రత బట్టి అవసరం మేరకు, ప్రభుత్వ పెద్దాసుపత్రికి రిఫర్ చేస్తారు. రిఫరల్ ఆసుపత్రుల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తాం, అక్కడ కూడా ప్రత్యేకంగా మద్దతు అందించి చికిత్స అందిస్తారని హరీశ్‌రావు తెలిపారు. ప్రతి మంగళవారం పూర్తిగా మహిళా వైద్య సిబ్బంది ఉండి వైద్యం అందిస్తారు. ప్రస్తుతం 100 ఆసుపత్రులు ప్రారంభిస్తున్నాం. రాబోయే రోజుల్లో 1200 సెంటర్లకు పెంచుతాం అని మంత్రి ప్రకటించారు. మహిళలందరూ ఆరోగ్య మహిళా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని హరీశ్‌రావు కోరారు.

**న్యూట్రిషన్ కిట్స్..**

శ్రీరామ నవమి పండుగ అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా న్యూట్రిషన్ కిట్స్ అందిస్తాం అని మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. బిడ్డ పుట్టగానే కేసీఆర్ కిట్స్, బిడ్డ పుట్టక ముందే న్యూట్రిషన్ కిట్ అందజేస్తామని ప్రకటించారు. పేద మహిళల కోసం ఆలోచించి ముఖ్యమంత్రి దీన్ని ప్రారంభిస్తున్నారని స్పష్టం చేశారు. నెయ్యి, ప్రోటీన్ మిక్స్ పౌడర్, కర్జూర పండ్లు, గోళీలు ఉంటాయన్నారు. పిల్లలు ఆరోగ్యంగా పుట్టాలనే ఉద్దేశంతో రాష్ట్రంలోని అందరు గర్భిణులకు ఇవ్వబోతున్నాం అని ప్రకటించారు. ఎవరూ అడగకముందే, సీఎం కేసీఆర్ మహిళల కోసం ఆరోగ్య మహిళ, కేసీఆర్ కిట్స్, న్యూట్రీషన్ కిట్స్, ఆరోగ్య మహిళ, కల్యాణ లక్ష్మీ, ప్రత్యేక గురుకులాలు.. ఇలా అనేక కార్యక్రమాలు ప్రారంభించారని హరీశ్‌రావు గుర్తు చేశారు.

## కవిత అరెస్ట్ తప్పదా?

(మొదటిపేజీ తరువాయి)

కవిత ఆదేశాల మేరకే పిళ్లై పనిచేశాడని ఈడీ రిపోర్ట్‌లో పేర్కొంది. లిక్కర్ పాలసీ రూపకల్పనలో కీలకంగా వ్యవహరించిన పిళ్లై, ఇండోస్పిరిట్ స్థాపనలో కూడా కీలక పాత్ర పోషించారు.

**ఈడీ నోటీసులతో బీఆర్ఎస్‌లో కలకలం**

ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీ-సులు జారీ చేయడం బీఆర్ఎస్ పార్టీలో కలకలం రేపింది. గురువారం విచారణకు రావాలని ఈడీ నోటీ-సుల్లో పేర్కొంది. హైదరాబాద్ వ్యాపారి అరుణ్ రామచంద్ర పిళ్లైతో కలిపి కవితను ప్రశ్నించనున్నట్లు- తెలుస్తోంది. ఈ కేసులో రామచంద్ర పిళ్లై కవితకు బినామీ అని ఈడీ మంగళవారం సీబీఐ ప్రత్యేక న్యాయస్థానానికి తెలిపింది. మద్యం వ్యాపారాల ఆమ్ ఆద్మీ పార్టీ నేతలకు రూ. 100 కోట్ల ముడుపులు ముట్టజెప్పిన సౌత్‌గ్రూప్‌లో కవిత పాత్ర కూడా ఉందని ఈడీ ఆరోపిస్తోంది.

# మహిళలు విద్యతో పాటు నైపుణ్యానికి సాన పెట్టాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**



వికారాబాద్ బ్యూరో 08 మార్చి ప్రజాపాలన : సమాజంలో పురుషులు, మహిళలు అందరూ సమానమేనని మహిళలు విద్యతో పాటు తమలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి, సానపట్టి ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో, మన అందరి జీవితాలలో మహిళల ప్రాధాన్యత ఎంతో ఉందన్నారు. పట్టణ ప్రాంతాలలోని మహిళలు అభివృద్ధి చెందినప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో ఇంకా మహిళలపై అఘాయిత్యాలు, దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. జ్యోతిబాపూలే పాఠశాల స్థాపించినప్పటి కాలానికి నేటి కాలానికి చాలా మార్పు వచ్చిందని, నేటి మహిళలు విద్యతో పాటు దేశ రక్షణ విభాగంలో , ఇతర అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని తెలియజేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగిందని, ఎన్నికలలో మహిళలు నిలబడి ఎన్నికవుతున్నారని, కానీ తమ విధులు స్వయంగా నిర్వహించలేక పోతున్నారని, స్వతహాగా రాజకీయాలు నిర్వహించే విధంగా మహిళలు ఎదగాలని అన్నారు. సమాజంలో ఇంకా కొంత మార్పు రావల్సిన అవసరం ఉందన్నారు. తమలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి ముందుకు సాగినప్పుడే సమాజంలో గౌరవం దక్కుతుందన్నారు. తల్లిగా భార్యగా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తున్న మహిళలు ఎంతో గొప్ప వారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా 3 నుండి 4 లక్షల వరకు రుణాలు అందించడం జరుగుతుందని, తీసుకున్న రుణాలతో సంస్థను స్థాపించుకొని యజమానులుగా మారి ఇతరులకు ఉపాధి కల్పించే విధంగా ఎదగాలన్నారు. దళిత బంధు పథకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు 10 లక్షల రూపాయలు అందించడం జరుగుతుందని, ఇట్టి అవకాశం తీసుకొని అభివృద్ధి చెందాలని సూచించారు. ఆశా వర్కర్లు, అంగన్వాడీలు తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గర్భిణీలకు మంచి సూచనలు సలహాలు అందజేస్తూ 90 శాతం స్త్రీలకు ప్రసవాలలో సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. గర్భిణీలు బాలింతలకు మంచి పౌష్టికాహారం అందించి గ్రామాలలో మంచి ఆరోగ్యవంతమైన తరాన్ని అందిస్తున్నారని, ఉద్యోగం చిన్నదైనా తల్లి బిడ్డలకు మేలు చేస్తున్నట్లు కలెక్టర్ వారి సేవలను ప్రశంసించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ, భారత దేశంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని, దేశంలో సమాజంలో పురుషులతో పాటు సమానంగా మహిళలు పాలు పంచుకుంటున్నారని, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, హింస లాంటి వాటిని అరికట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన మహిళ ఉద్యోగినులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రం శాలువతో సన్మానించారు. జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకాదేవి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని లలిత కుమారి, భూగర్భ జల శాఖ అధికారి దీపారెడ్డి, సిడిపిఓ రేణుక, ఏ సి డి పి ఓ శ్రీలక్ష్మి లతో పాటు అంగన్వాడీ టీచర్లు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళా సభ్యులకు కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళా అధికారులతో కలిసి కలెక్టర్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కవులు సంగీతపు రాజలింగం, కళాకారులు అర్చన తదితరులు తమ కవితలు పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, డి ఆర్ డి ఓ కృష్ణన్, విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, భూగర్భ జల శాఖ అధికారి దీపా రెడ్డి, మెప్మా పీడీ రవికుమార్, ఏపీ డి నర్సింలు జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అలివేణి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



మంచిర్యాల టౌన్, మార్చి 08, ప్రజాపాలన: దేశంలో మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతూ ముందుకు సాగుతున్నరని మహిళ అభ్యున్నతే దేశానికి అభ్యున్నతి అని సమాజానికి వెన్నెముకలా సేవలందించే మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించినప్పుడే దేశం పురోగతి చెందుతుందని వారు అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సురేఖ సూచనల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లను మున్సిపల్ కౌన్సిలర్లు ను కాంగ్రెస్ నేతలు శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ వేములపల్లి సంజీవ్,ఎస్ సి సెల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు,కౌన్సిలర్ రామగిరి భానేశ్, బిసి సెల్ మంచిర్యాల జిల్లా చైర్మన్ వడ్డే రాజమౌళి, పూదరి ప్రభాకర్,చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

రాముని చెరువు వాకర్స్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని రాముని చెరువు వాకర్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన మహిళలను వాకర్స్ సభ్యులు శాలువా, పూల మాలలతో అత్తి సరోజ, డా. జ్యోతి, డా. అన్నపూర్ణ, అడ్వకేట్ పేరం అలేఖ్య, వి. మంజుల, సి. హెచ్,విజయ లక్ష్మి, సురభి స్వాతి, తిరత్ కౌర్, నసీన బేగం,రెహానా బాను, లలిత రాధమణి,అర్చన, పద్మలత లను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సభ్యులు గజెల్లి వెంకటయ్య, తిరుపతి,వేముల వీరేశం, గుండేటి యోగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

బి ఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో

వి వి డి ని కళాశాలలో అంతర్జాతీయ మహిళా వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు కేక్ కటింగ్ మహిళా లెక్చరర్లకు సన్మానం చేశారు.

ఈ మంచిర్యాల నియోజకవర్గం బి ఆర్ ఎస్ వి ఉపాధ్యక్షులు దగ్గుల మధు కుమార్, ఎన్ఎస్ఎస్ జిల్లా అధికారి ఉదారి చంద్రమోహన్ గౌడ్ నక్క తిరుపతి, గాండ్ల సంజయ్ ,కాటంరాజు, కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

మందమర్రి పట్టణం లో

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మందమర్రి పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో "మహిళా సదస్సు" కార్యక్రమం, ఆటల పోటీల కార్యక్రమంలో గెలుపొందిన మహిళా పోటీదారులకు మంచిర్యాల జిల్లా పరిషత్ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలలో గెలుపొందిన మహిళా పోటీదారులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ బీఆర్ఎన్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, సోషల్ మీడియా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షణ లేదని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

**వైఎస్ఆర్టిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉప్పరి ప్రసాద్**



వికారాబాద్ బ్యూరో 8 మార్చి ప్రజాపాలన : మహిళలకు రక్షణ కరువైందని వైఎస్ఆర్టిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉప్పరి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మహిళా దినోత్సవం సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి తెలంగాణ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని వినతిపత్రం అందజేయడం జరిగింది. అందులో భాగంగా వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉప్పరి ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అత్యాచారాల విషయంలో, మహిళలను ఎత్తుకుపోవడంలో, రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు భద్రత కల్పిస్తున్న అంటున్న కేసిఆర్ సర్కార్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. కెసిఆర్ కు మహిళల పట్ల చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఏటా 20 వేల అత్యాచారాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మహిళలు కేసీఆర్ కు ఓట్లు వేసే యంత్రాలుగా మారరాదని హితవు పలికారు. కెసిఆర్ కు ఆడవాళ్ళు అంటే చిన్నచూపు చూస్తున్నారని ఘాటుగా స్పందించారు. కెసిఆర్ కు ఆడవాళ్లు అంటే కక్ష దళిత మహిళలు అని చూడకుండా దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఒకే ఒక్క మహిళ కవితకు రక్షణ మాత్రమే ఉందని దెప్పిపొడిచారు. ఏకంగా రాష్ట్ర ప్రథమ పౌరురాలు గవర్నర్ మీదనే అసభ్య పదజాలం ప్రయోగిస్తున్నారన్నారు. స్వయంగా గవర్నర్కే గౌరవం లేదన్నారు. మా వైఎస్ఆర్ టిపి వ్యవస్థాపకురాలు షర్మిల ఒక మహిళ అయ్యుండి సర్కార్ నిర్లక్ష్యాన్ని ఎండగడుతుంటే నోటికి వచ్చినట్లు తిట్టారని విమర్శించారు. మహిళా దినోత్సవం అని చెప్పి కేసీఆర్ మహిళలను మోసం చేశారు. షర్మిలమ్మను ట్యాంక్ బండ్ వద్ద అరెస్టు చేసి బొల్లారం పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అందుకుగాను వికారాబాద్ నియోజకవర్గంలో నల్ల బ్యాడ్జీలతో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నిరసన తెలపడం జరిగిందని ఉప్పర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా సీనియర్ అధ్యక్షురాలు రజిని మేడం, వికారాబాద్ జిల్లా యూత్ ప్రెసిడెంట్ కొంపల్లి వేణుగోపాల్, ధారూర్ మండల ప్రెసిడెంట్ ఏం రత్నం, వికారాబాద్ మండల ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి, వికారాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి ఎండి గౌస్, మోమిన్ పేట్ మండల్ ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు ఇసాక్, డ్వాక్రా సంఘం మహిళా అధ్యక్షురాలు పద్మ, మహిళా అధ్యక్షురాలు సుజాత, కోటిపల్లి మండల ప్రెసిడెంట్ విఠలాచారి, వికారాబాద్ నియోజకవర్గ ఓసి సెల్ అధ్యక్షులు ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



శంకరపట్నం మార్చి08 ప్రజాపాలన రిపోర్టర్ :శంకరపట్నం మండల కేంద్రంలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె స్వరూప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్త్రీ మూర్తి లేనిదే మానవజాతి లేదన్నారు. తల్లిగా, చెల్లిగా, భార్యగా మెదులుతూ సమాజాన్ని నడిపిస్తున్నారని, మహిళా అభ్యున్నతికై, సాధికారత కోసం, పురుషులతో సమాన హక్కులకై ప్రతి ఒక్క మహిళ కృషి చేయాలని అన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. మహిళలు ఆటపాటలతో కోలాట నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో శారద, లక్ష్మి, సునీత, లత, రాజేశ్వరి, రమ్య, పద్మ, రాధిక, రేణుక, సుష్మ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ క్యాంపు కార్యాలయం మహిళా దినోత్సవం



మధిర మార్చి 8 ప్రజా పాలన ప్రతినిధి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మహిళా ప్రజా ప్రతినిధులను మధిర మున్సిపాలిటీ చైర్మన్ మొండితోక లత ఎంపీ క్యాంపు కార్యాలయంలో మహిళా దినోత్సవ సందర్భంగా మధిర మున్సిపల్ చైర్మన్ ని సన్మానించన పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరావు ఈ సందర్భంగా మధిర మునిసిపల్ చైర్మన్ మొండితోక లత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలోరాణించాలని,ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమాజ నిర్మాణంలో భాగస్వాములు చేస్తున్నారు అదే విదంగా అన్ని రంగాలతో పాటు రాజకీయ రంగంలో కూడా మహిళలకు సమానంగా ఉండాలని కెసిఆర్ ప్రభుత్వం లో మహిళలకు రాజకీయరంగంలో అధిక ప్రాధాన్యం ఇచ్చారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మహిళా ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



ఎర్రుపాలెం మార్చి 8 ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక టిఆర్ఎస్ పార్టీ ఆఫీసు నందు బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాని ఘనంగా నిర్వహించినారు. ముందుగా కేక్ కట్ చేసి మహిళలకు ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులకు మహిళా నాయకులకు ఘనంగా సన్మానించినారు. ఎంపీపీ శ్రీమతి దేవరకొండ శిరీష కి, సర్పంచ్ ఎర్రమల రేణుక కి , సర్పంచ్ భూక్య నాగమణి కి, ఎంపీటీసీ మెండిగుద్దల అప్పమ్మ కి, మహిళా మండలి అధ్యక్షురాలు పులి శిరీషకి ,ప్రధాన కార్యదర్శి తోమ్మండ్రు సరోజినీకి, మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ , మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు , వైసిపి సురనేని రామకోటిశ్వర రావు ,ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు ,ఎంపీటీసీ షేక్ మస్తాన్ వలి, ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు , సర్పంచ్ పురుషోత్తం రాజు, యువజన అధ్యక్షులు కొండెపాటి సాంబశివరావు లకు శాల్వా లు కప్పి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రమల విజయభాస్కర్ రెడ్డి, గుర్రాల పుల్లారెడ్డి , టౌన్ పార్ట్ అధ్యక్షులు చిన్నం రాము, బుచ్చిరెడ్డిపాలెం గ్రామం ఎర్రమల కృష్ణారెడ్డి , బనిగండ్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు రామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మాజీ షేక్ హుస్సేన్, ఎర్రుపాలెం టౌన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ , ఎర్రుపాలెం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీపాల శెట్టి తిరుపతిరావు , ఆకుల నాగేశ్వరావు, దేవరకొండ చిరంజీవి ,మేండిగుద్దల వెంకయ్య, మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనపనూరి భాస్కర రామ్, దేని వెంకయ్య వెంకటేశ్వరరావు , వెంకట్ తోటపల్లి బాలరాజు, పల్లె కంటి సుబ్బారావు, నంద్రురు రాంబాబు, పులి నాగయ్య ,సగ్గుర్తి వెంకటరత్నం , నల్లమోతు దానయ్య ,మండల నాయకులు నంద్రు రవి ,కత్తి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



మేడిపల్లి, మార్చి 8 (ప్రజాపాలన ప్రతినిధి) పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మంది మహిళలతో అంగరంగ వైభవంగా క్రీడలు లేమాన్ స్పున్,మ్యూజికల్ చైర్,తగ్గఫర్,రన్నింగ్ లాంటి పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచారు. అనంతరం కార్పొరేటర్ ఏర్పాటు చేసిన మధ్యాహ్నం భోజనం తరువాత మహిళ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు తమ తమ ప్రసంగాన్ని వినిపించారు. తదనంతరం కేక్ కట్ చెసి శుభాకాంక్షలు తెలుపుకొని,క్రీడల్లో విజేతలకు మెమోంటో అందించి,వచ్చిన ప్రతి మహిళ సోదరీమణులందరిని కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి శాలువతో మర్యాదపూర్వకంగా సన్మానించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల,25వ డివిజన్ అధ్యక్షురాలు మంజుల, రాజేశ్వరి,లక్ష్మి,నళిని,శోభ, 25వ డివిజన్ లోని విహరిక,శ్రీ సాయి నగర్,సాయి హిల్స్,క్రాంతి కాలనీల మహిళలు,పెద్దఎత్తున పాల్గొన్నారు.

## స్నేహ కార్యాలయంలో ఘనంగా...

# మహిళా దినోత్సవ వేడుకలు







హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని స్నేహ సంస్థల కేంద్ర కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా ముందంజ వేస్తున్నారన్నారు. ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అన్న భావజాలం కాకుండా పురుషులు, మహిళలు ఇద్దరు సమానమే అన్న సమానత్వం రానున్న భవిష్యత్ తరాలకు అందజేయాల్సిన గురుతర బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ప్రతీ పురుషుడి విజయం వెనక ఒక మహిళ ఉన్నట్లే, ప్రతీ మహిళ విజయం వెనక పురుషుడు కూడా ఉంటాడన్నారు. ఈ సందర్భంగా స్టాఫ్ నిర్వహించిన డాన్స్ ప్రోగ్రాం అందరినీ అలరించాయి ఈ





కార్యక్రమంలో స్నేహ గ్రూప్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు తో పాటు స్నేహ సంస్థల హెచ్ ఆర్ పద్మా శర్మ, స్నేహ ఛానల్ సిబ్బంది, మాస్టర్ కీ ఛానల్ సిబ్బంది, స్నేహ అడ్మిన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి: ఎమ్మెల్యే అజ్మీర రేఖ నాయక్



జన్నారం, మార్చ్ 08, ప్రజాపాలన: మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అజ్మీర రేఖ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సమావేశంలో మండల మహిళా అధ్యక్షురాలని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండలంలోని కలమడుగు గ్రామ పంచాయతీ చెందిన గుర్రం శిరీష ఉత్తమ గ్రామ పంచాయతీ సర్పంచిగా ప్రకటించిన సందర్భంగా ఆమెను అభినందించారు. మండలంలోని మందపల్లి అనాధ ఆశ్రమంలో మహిళ ఉపాధ్యాయురాలు జి శ్రీలత, ఎస్ స్వర్ణలత, ఏ కరుణ, ఆశ్రమంలోని విద్యార్థులకు బుక్స్ పెన్సిళ్లు పంపిణీ చేశారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను అభివృద్ధి కావడానికి అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ మహిళలకు ప్రోత్సహించడం లేదనియన్నారు. మహిళలపై వివక్షత పని స్థలాల్లో వేధింపులు, అణిచివేత గురవుతున్నారని వాటిని అరికట్టాలని ప్రభుత్వాన్ని ఆమె కోరారు. పురుషులతోపాటు మహిళలకు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చ్ 8 ఆవిర్భావం జరిగి సరిగా 112 సంవత్సరం అయిందని నేటికి మహిళల బ్రతుకులో ఏలాంటి మార్పులు లేవని మహిళల పై హత్యచారలు , హత్యలు జరుగుతూనే ఉన్నాయని వీటిని అదుపు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం మయన్నానారు. గతం నుండి నేటి వరకూ ప్రపంచ వ్యాపితంగా శ్రామిక మహిళ సంఘాలు, సంస్థలు ఉద్యోగులు, మార్చ్ 8 ని హక్కులా దినంగా జరుపుపాలన్నారు. ఆర్థిక రాజకీయ సాంఘిక సాంస్కృతిక సమస్యలను చర్చిన్చుకునేదుకు సంగటితం అయెందుకు స్ఫూర్తి దాయకంగా జరుపుకోవాలన్నారు. రాష్ట్రంలో మిషన్ భగీరథ అంటూ మంచి నీళ్ళు ప్రతి ఇంటికి సరపర ఏమోకానీ, మధ్యం భగీరథ ఏరులై పారుతుందాని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణా ప్రభుత్వం మధ్యంనీ ఒక ఆదాయ వనరుగా చూస్తుందని దాని ఫలితంగా ఒంటరి మహిళల తో పాటు అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని మధ్యంనీ వెటనే నిషేదించాలని డిమాండ్ చేశారు. మహిళలకు కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ ధరలు పెంచి కానుకలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. మండల ఉత్తమ గ్రామ సర్పంచిగా ప్రకటించినందుకు మండల ఎంపీడీవో అరుణ రాణి, ఎంపీపీ మాదాడి సరోజన, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి పద్మ, వ్యవసాయ క్లస్టర్ త్రిసంధ్య, తదితరులు ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో కామన్ పల్లి గుర్రం గోపాల్ రెడ్డి, శ్రీరాముల గంగాధర్, పసివుల్లా, శివకుమార్, ప్రకాష్, రాజా టీచర్, వెంకన్న, అంజన్న, తదితరులు పాల్గొన్నారు.

## భరత్ విద్యాసంస్థలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



మధిర, మార్చి 8 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణంలోని భరత్ విద్యాసంస్థలలో బుధవారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల కరస్పాండెంట్,మధిర మున్సిపాలిటీ వైస్ చైర్మన్ విద్యాలత వెంకటరెడ్డి హాజరయ్యారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన డిబేట్ పోటీలలోని విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శీలం విద్యాలత వెంకటరెడ్డి మాట్లాడుతూ.... ప్రస్తుతం సమాజంలో మహిళలు అనేక రంగాలలో ముందుకు పోతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ ఈ పోటీ ప్రపంచంలో ముందుకు సాగుతూ జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,రవీందర్ రెడ్డి,భవాని,త్రివేణి, ప్రియాంక,స్రవంతి,ఉమా,రమ్య,పద్మ,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ సంక్షేమం కోసం మహిళ ఆరోగ్య కేంద్రాలు: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్




మంచిర్యాల బ్యూరో, మార్చ్ 8, ప్రజాపాలన : మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా ఆరోగ్య కేంద్రాల ద్వారా మహిళల ఆరోగ్య సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని హమాలివాడలో గల బస్తీ దవఖానలో ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాన్ని మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సి. సుబ్బరాయుడుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ సంక్షేమం కోసం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. , ఈ నేపథ్యంలో జిల్లాలోని జైపూర్ మండలం కుందారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బెల్లంపల్లి మండలం తాళ్ల గురజాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మంచిర్యాల పట్టణంలోని హమాలివాడలో గల బస్తీ దవాఖానలో ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి మంగళవారం ఈ కేంద్రాలలో పరీక్షలు నిర్వహించి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
గురువారం 09, మార్చి 2023

## మౌలిక వసతుల రంగం పూజనీయమైనదా ?

మన జిడిపిలో కనీసం మూడు శాతం కూడా వైద్య ఆరోగ్య రంగానికి కేటాయించడం సాధ్యం కాదని, విద్యారంగానికి కనీసం 6 శాతం కూడా కేటాయించడం కుదరదని పాలకులు చెప్తున్నారు. ఆర్థిక వనరుల కొరత కారణంగా ఆ విధమైన కేటాయింపులు చేయడం కుదరడం లేదని వారు అంటున్నారు. అదే మౌలిక వసతుల కల్పన రంగం దగ్గరికి వచ్చేసరికి మాత్రం ఆ మాట అనడం లేదు. నిజానికి ముందు మౌలిక వసతుల రంగానికి అధిక కేటాయింపులు చేసిన తర్వాతనే ఆర్థిక వనరుల కొరత గురించి మాట్లాడడం మొదలుపెడుతున్నారు. ఇలా విద్య, వైద్యం రంగాలను నిర్లక్ష్యం చేయడం అసమానతలను మరింత పెంచే ఆర్థిక వ్యూహంలో భాగమే. ప్రజల సంక్షేమానికి చేయవలసిన ఖర్చును బాగా తగ్గించి అలా మిగిల్చిన వనరులను మౌలిక వసతుల కల్పన రంగానికి కేటాయిస్తున్నారు. అందులో ప్రైవేటు పెట్టుబడిదారులు బాగా దోచుకోవచ్చు."భౌతిక మౌలిక వసతుల కల్పన " ప్రతీ దేశంలోనూ అత్యంత అవశ్యమైనదిగా అందరూ పరిగణిస్తారు. దేశాభివృద్ధికి అవసరమైన దానికన్నా ఎప్పుడూ మౌలిక వసతులు తక్కువ మోతాదులోనే ఉంటాయని అందరూ అంగీకరిస్తారు. అందుచేత మౌలిక వసతుల కల్పన రంగంలో ఎంత పెట్టుబడి పెట్టినా అది తక్కువే ఔతుందన్నది వారి అభిప్రాయం. ఈ మాదిరి అభిప్రాయం అభ్యుదయవాదులైన మేధావులు సైతం వ్యక్తం చేస్తారు. ఈ కారణంగానే మౌలిక వసతుల కల్పన రంగానికి ఎంత కేటాయించినా మామూలుగా ఎవ్వరూ అభ్యంతరం పెట్టరు. ఆ ప్లానుల అమలు సాధ్యమా కాదా అన్న విషయం గురించి, అవి వాస్తవంగా ఆచరణలోకి వస్తాయా రావా అన్న విషయం గురించి, ఆ ప్రాజెక్టులకు కేటాయించిన బడ్జెట్ నంతటినీ ఖర్చు చేయగలుగుతారా లేదా అన్న విషయం గురించి చర్చలు జరుగుతాయే తప్ప అసలు ఆ ప్రాజెక్టులు అవసరమా కాదా అన్న విషయం గురించి చర్చ జరగదు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో మౌలిక వసతుల కల్పన రంగానికి భారీగా కేటాయింపులు పెంచారు. దానిపై చర్చ జరుగుతున్నప్పుడు కూడా బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాన్ని యావత్తూ ఖర్చు చేయలేకపోతున్నారన్న విషయం మీద చర్చ జరిగిందే తప్ప అంత ఎక్కువ మొత్తాన్ని కేటాయించడం ఉచితమా కాదా అన్న దాని మీద జరగలేదు. అంత ప్రాధాన్యతను మౌలిక వసతుల కల్పన రంగానికి ఇవ్వడం ఎందుకన్న అంశం మీద చర్చ లేదు. ఈ రంగాన్ని అత్యంత 'పవిత్రమైన' రంగంగా, ఎవరూ ప్రశ్నించడానికి వీలులేని రంగంగా భావించడం వల్లే ఆ విధంగా జరుగుతోంది. భౌతిక మౌలిక వసతుల కల్పన ఏ మోతాదులో ఉండాలనేది ఒక దేశం అమలు చేసే ఆర్థికాభివృద్ధి వ్యూహం బట్టి ఉండాలి. అంతే తప్ప ఆయా దేశాల ప్రత్యేక పరిస్థితులతో నిమిత్తం లేకుండా అన్ని దేశాలకూ, అన్ని కాలాలకూ ఒకే విధమైన ప్రాధాన్యతతో మౌలిక వసతుల కల్పన రంగం ఉండకూడదు. సామ్రాజ్యవాదం విస్తరిస్తున్న కాలంలో పోర్టుల నిర్మాణం అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగంగా ఉండేది. భారతదేశాన్ని సామ్రాజ్యవాదులు ఆక్రమించుకున్నప్పుడు సముద్ర మార్గాల ద్వారా అంతర్జాతీయ వాణిజ్యం జరిగే అవకాశాలు పెరిగాయి. సంపన్న దేశాలకు కావలసిన ముడిపదార్థాలను ఎగుమతి చేయడానికి, సంపన్న దేశాలలో ఉత్పత్తి అయిన సరుకులను మార్కెట్లకు తరలించడానికి పోర్టుల అవసరం చాలా రెట్లు పెరిగింది. అందుకే వలస దేశాల్లో అంతకు ముందెన్నడూ లేనంత ఎక్కువగా పోర్టుల నిర్మాణం అవసరం ముందుకొచ్చింది. అదే పదహారో శతాబ్దంలో పాలించిన షేర్ షా సూరి కూడా తన హయాంలో మౌలిక వసతుల కల్పనకు ఎక్కువ వనరులు కేటాయించాడు. ఐతే అతడు ఎక్కువగా రోడ్ల నిర్మాణానికి కేటాయించాడు. ఎందుకంటే అప్పటి ఆర్థిక వ్యూహంలో రోడ్ల ద్వారా సుదూర వ్యాపారం చేయడం ప్రధాన భాగం అయింది. అంత ప్రాధాన్యత సముద్ర వ్యాపారానికి అతను ఇవ్వలేదు. పోర్టులకు ఇచ్చినట్టే రైల్వే లైన్ల నిర్మాణానికి కూడా బ్రిటిష్ పాలనా కాలంలో అధిక ప్రాధాన్యతనిచ్చారు. మన దేశంలోని ముడి పదార్థాలను రేవు పట్టణాల వరకూ తరలించడానికి అవి అవసరమయ్యాయి. వాటి నిర్మాణంలో పెట్టుబడులు పెట్టే ప్రైవేటు కంపెనీలకు లాభాలు గ్యారంటీ ఇస్తామని కూడా ప్రకటించారు. ఐతే ఎవరు ఎందుకోసం మౌలికవసతుల కల్పనకు ప్రాధాన్యతనిచ్చినా, అంతిమంగా అది దేశానికి లాభమే కదా ఎప్పటికైనా వాటిని నిర్మించాల్సినదే కదా అని వాదించవచ్చు. ఐతే భవిష్యత్తులో ఎప్పటికో అవసరం కావచ్చు అన్న పేరుతో మనకున్న పరిమితమైన వనరులను ఎక్కువ ఫలితాలు రాబట్టేలా, మన ఆర్థికవ్యూహం సక్రమంగా అమలు జరిగేలా వినియోగించడం మానేసి మౌలిక వనరుల రంగానికే కేటాయించడం సరైనది కాదు. దానివల్ల ఎక్కడ ఉపాధి కల్పన తక్షణం అవసరమో అక్కడ కల్పించడం సాధ్యం కావడం లేదు. ఇదే కార్ల్ మార్క్స్ అయితే ఉత్పత్తి శక్తుల ఆధునీకరణను ఎప్పుడూ సమర్థిస్తాడు గనుక తక్షణమే ఉపయోగపడని మౌలికవసతుల కల్పన ప్రాజెక్టులకోసం చేసే కేటాయింపులను కూడా బలపరిచివుండేవాడు అన్న అభిప్రాయం కొంతమందిలో ఉంది. ఉదాహరణకు– బ్రిటిష్ వారు భారతదేశంలో రైల్వేల నిర్మాణం చేపట్టినప్పుడు ఆ రైల్వేలు తక్షణమే వలస పాలకుల దోపిడీకి తోడ్పడేవే అయినా దీర్ఘకాలంలో భారత సమాజం ఆధునీకరణకు ఆ రైల్వేలు దోహదం చేస్తాయి గనుక దానిని మార్క్స్ సమర్థించి వుండేవాడు అని వారంటారు. కాని న్యూయార్క్ డైలీ ట్రిబ్యూన్ పత్రికకు మార్క్స్ రాసిన ఒక వ్యాసంలో ఈ తరహా ఆధునీకరణకు పూర్తి వ్యతిరేకతను వెలిబుచ్చాడు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఇండియాలో నిర్మిస్తున్న రైల్వేలు భారతీయులకు ఎందుకూ పనికిరావు అని కూడా అన్నాడు. అయితే...దానర్థం రైల్వేలు అసలు ఏ మాత్రమూ భారతీయులకు ఉపయోగపడవు అన్నట్టుగా మనం తీసుకోకూడదు. రైల్వేలు ప్రస్తుతం భారతీయులకు ఉపయోగకరంగా ఉండడమే కాదు, వాటిని ప్రారంభించిన తొలి దినాల్లో కూడా మనకు ఉపయోగపడ్డాయన్నది వాస్తవం. ఆ కాలంలో మన దేశ వనరులను కొల్లగొట్టడం కోసమే వాటిని ప్రారంభించి వుండొచ్చు. కానీ అవి భారతీయులకు ఎందుకూ పనికిరావు అని చెప్పడం కొంత అతిగా ఉంది. అయితే ఇక్కడ మార్క్స్ నొక్కిచెప్పదలచుకున్న అంశం వేరు. ఆనాటి కాల మాన పరిస్థితుల్లో భారతీయులకు రైల్వేల నిర్మాణం అంత ప్రాధాన్యత కలిగిన అంశం కాదు. అది అప్పటి వలస పాలకులకు ప్రాధాన్యత కల అంశం. అందుకే వాటి నిర్మాణం చేపట్టడం జరిగింది. అందుకోసం ఇక్కడి వనరులను కూడా ఎక్కువగా ఖర్చు చేయడం జరిగింది. అదే భారతీయులకే స్వేచ్ఛ ఉండివుంటే వారు ఆనాడు అంతంత భారీ వనరులను రైల్వేలకోసం కేటాయించి వుండేవారు కాదు. మౌలిక వసతుల స్థాయి ఒక దేశంలో ఎప్పుడైనా, అప్పటి అవసరాలకన్నా కొంత తక్కువగానే ఉంటుంది. ఎప్పటికప్పుడు పెట్టుబడులు పెట్టి ఆ కొరతను అధిగమించాల్సివుంటుంది. అయితే ఎంత మోతాదులో ఆ పెట్టుబడులు ఉండాలి అన్నది ఆనాడు ఆ దేశం రూపొందించుకున్న ఆర్థికాభివృద్ధి వ్యూహం బట్టి నిర్ణయించబడాలి. అంతే తప్ప ఎంత ఎక్కువ పెట్టుబడి మౌలికవసతుల కల్పన రంగంలో పెట్టినా అది తక్కువే అన్న దృక్పథం కూడదు. ప్రస్తుతం నయా ఉదారవాద దశలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ పరిస్థితి ఒక ప్రత్యేకమైన డిమాండ్‌ను సృష్టించింది.

# రాజ్యాంగంపై హిందూ మతోన్మాదుల దాడి

భారతదేశం ఈనాడు రాజ్యాంగ సంక్షోభంలో ఉంది. భారతదేశంలోని ప్రధాన పాలక వర్గాలు నిరంతరం రాజ్యాంగ ఉల్లంఘనకై ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. రాజ్యాంగం ఒక సామాజిక సాంస్కృతిక విప్లవ మార్గం. రాజ్యాంగం భారతదేశ నిర్మాణ సౌధం. భారతదేశానికి ఒక నిర్మాణాత్మక పరిపాలనా క్రమాన్ని ఇవ్వడానికి అంబేద్కర్ 1949 నవంబర్ 20వ తేదీన భారతదేశాన్ని సర్వ సత్తాక సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా ప్రకటించారు. రాజ్యాంగంలో ప్రధాన సూత్రం ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం. నిజానికి రాజ్యాంగ అంతర్గత శక్తి ఆలోచనా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ. అంబేద్కర్ భారత రాజ్యాంగ సౌధ నిర్మాణంలో జీవశక్తుల్ని బౌద్ధం నుంచి కూర్చారు. బౌద్ధంలో ఉన్న కరుణ, ప్రేమ, ప్రజ్ఞ, జ్ఞానం, విశ్లేషణ, తర్కం, ప్రశ్నలను రాజ్యాంగంలో సమన్వయించారు. స్వతఃసిద్ధ స్వాభావిక హక్కు ద్వారా జీవితాన్ని పూర్తి స్థాయిలో ఆస్వాదించడానికి బౌద్ధం మార్గం చూపింది. ఆ మార్గాన్ని అంబేద్కర్ రాజ్యాంగంలో స్వీయ దర్శనంతో అన్వయించారు. అంబేద్కర్ ఇక్కడ తన శిల్ప నైపుణ్యాన్ని చూపించారు. జీవితానుభవా సారాన్ని సమన్వయించారు. భారత రాజ్యాంగాన్ని మనం లోతుగా చూస్తే అంబేద్కర్ అంతకు ముందటి వర్ణ సూత్రాల్ని కూల్చి నూత్న ధర్మాల్ని ప్రతిపాదించిన జ్ఞానదృష్టి కనిపిస్తుంది. ప్రధానంగా ఆదర్శ సూత్రాలను మనం ఒకసారి పరిశీలిస్తే మంచి మాట, మంచి సంబోధన మానవతా సౌరుతో హృదయ దీపాలు వెలిగిస్తుంది. అంబేద్కర్ నిజానికి కులేతరమైన సంబోధనకు పాదులు వేశాడు. దాంతో భారతదేశ స్వరూపం మారింది. వాడు, వీడు, అరే, ఒరే, అసే, ఒసే, కులనామ, కులహీన సంబోధనా క్రమం మెల్లగా అంతరిస్తుంది. అంబేద్కర్ సమ్యక్ వాక్కుని భారతదేశంలో బహుముఖంగా ప్రవేశపెట్టారు. కులేతరమైన రాత, మతాతీమైన లౌకిక దృష్టి మతోన్మాదేతరమైన జ్ఞాన బోధకు అవకాశం కల్పించారు. రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్‌ది శాస్త్రీయ దృష్టి. ఆయనది హేతువాద దృక్పథం. ఆయన లౌకికవాద తాత్త్వికుడు. నిరావేశ జ్ఞానోత్పత్తికి ఆయన రాజ్యాంగంలో మార్గం చూపించారు. భారతదేశం ఆవేశపూరితంగా మత ఘర్షణలలో ఎంతో రక్తాన్ని నేలలో ఇంకింప జేసింది. ఈ రోజు 136 కోట్ల మంది జీవించి ఉన్నారంటే అది భారత రాజ్యాంగ స్ఫూర్తితోనే జరిగింది. భారతదేశంలో ఈనాడు హిందూ పునరుద్ధరణ వాదం నడుస్తుంది. ఆర్.ఎస్.ఎస్, విశ్వహిందూ పరిషత్, బి.జె.పి. సన్యాసులు, యోగులు, రాజకీయ నాయకులు హిందూవాదాన్ని బహుముఖంగా తీసుకెళుతున్నారు. శాస్త్రీయ జ్ఞాన ప్రవాహాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. జ్ఞానం విశ్వజనీనమైనది. ఒకరిలో పుట్టి ప్రపంచవ్యాప్తం ప్రవహించే గుణం దానికి ఉంటుంది. జ్ఞానం మానవునిలో విస్తరించినప్పుడే మానవ స్వభావం అనే



భావనలో మానవులందరు కొన్ని ఉమ్మడి లక్షణాలు కలిగివుంటారు. నమ్మకం ఇమిడి ఉంటుంది. మానవులందరూ నవ్వుతారు. ఏడుస్తారు. అనేక భావోద్రేకాలు సమానంగానే ఉంటాయి. మానవులందరూ సమానమనే భావన రావాలంటే దానికి తప్పక రాజ్యాంగ జ్ఞానం అవసరం. మానవుడు మతానికో, కులానికో కట్టుబడి ఉన్నప్పుడు విస్తృతమైన జ్ఞానాన్ని సంపాదించుకోలేరు. ఈనాడు మన సామాజిక వ్యవస్థ కుల, మత, అస్పృశ్యతతో కూడి ఉండటానికి కారణం మత వ్యవస్థే. సాంప్రదాయకంగా హిందూ ధర్మ శాస్త్ర విధాయకులు మానవ జీవితానికి ధర్మార్థ కామ మోక్షాలు నిర్ణయించారు. బౌద్ధం అయితే జ్ఞానము, తర్కము, నైతికత, మానవతా, ఆత్మీయత, అధ్యయనము, ఆదర్శాలను రూపొందించింది. వీటి ద్వారా భావప్రకటనా స్వేచ్ఛను అంబేద్కర్ రాజ్యాంగంలో 19వ అధికరణను రూపొందించారు. ఇది దేశీయతకు మూలమైనది. ముఖ్యంగా భావప్రకటనా స్వేచ్ఛలో ఆయుధాలు లేకుండా శాంతియుతంగా సమావేశం జరుపుకునే స్వేచ్ఛను ఇచ్చారు. అయితే మతోన్మాద భావజాలం ఉన్నవారు ఆయుధాలతో ఇప్పుడు ప్రదర్శనలు చేస్తున్నారు. అది రాజ్యాంగ వ్యతిరేకమైన అంశం. రాజ్యాంగంలో గొప్ప విషయం స్వేచ్ఛను ప్రాథమిక హక్కుగా గుర్తించడం, 19వ అధికరణలోనే ఏ కులం వారైనా, ఏ వర్ణం వారైనా ఏ వృత్తినైనా, ఏ వ్యాపారాన్నైనా చేసుకోవచ్చునని 'జి' క్లాజులో చెప్పారు. అయితే భారతదేశంలో ఇప్పటికీ వ్యాపారం మొత్తం పది కులాల చేతుల్లోనే ఉండిపోయింది. వ్యాపారాన్ని కుల నిబద్ధం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం. అయితే బ్యాంకులు కింది కులాల వారికి డబ్బు ఇచ్చి వ్యాపారాన్ని వృద్ధి చేయాలి. అయితే వాళ్ళు బ్యాంకులకు డబ్బులు ఎగ్గొట్టే వారిని చూసి మరీ డబ్బులిస్తున్నారు. వీళ్ళలో డబ్బులు ఎగ్గొట్టిన వారందరూ అగ్రవర్ణం వాళ్ళే. ఆస్తులు జప్తు చేసేది మాత్రం బడుగు వర్గాలవి. చైనాలో వస్తు ఉత్పత్తికి, వస్తువు అమ్మడానికి వర్ణ, కుల బేధాలు లేకపోవడం వల్ల నూటికి తొంబై మంది వస్తు ఉత్పత్తిలో గానీ, ప్రపంచ వస్తు వ్యాపారంలో గానీ ఉన్నారు. ఇక్కడ కుల భావనతో బ్యాంకులు నిర్వహించ బడటం వల్ల దళితులు, బహుజనులు తమ నైపుణ్యాన్ని వస్తు శిల్పంలో నిలిపి వ్యాపార వస్తువుగా మార్చలేకపోతున్నారు. బ్యాంకులు పాలకుల ఆదేశాల మేరకు రాజ్యాంగాన్ని నిరాకరించే పనిలో ఉన్నాయి. నిజానికి భారత రాజ్యాంగ అధికరణ 15 ఏమి చెబుతుందంటే కుల, మత, లింగ, పుట్టిన ప్రదేశం కారణంగా వివక్షతకు తావులేదు. ఇది అంబేద్కర్ యొక్క మహోన్నతమైన సిద్ధాంత ఆచరణ నుంచి రూపొందించిన సూత్రం. సమాజంలోనే కాక కుల, మత వివక్ష అన్ని విశ్వవిద్యాలయాల్లో జరుగుతుంది. విశ్వ విద్యాలయాల్లో దళిత విద్య మీద రోహిత్ వేముల ఆత్మహత్య తరువాత పెద్ద యెత్తున దాడులు, అణచివేతలు జరుగుతున్నాయి. మొత్తం శాస్త్ర, సాంకేతిక, ఆర్థిక, చరిత్ర, రాజకీయ శాస్త్రాలన్నింటిలో దళితులకు సీట్లు తగ్గించారు. నరేంద్ర మోడీ పుట్టిన బీసీలకు, శూద్రులకు కూడా పరిశోధనా రంగంలో కేంద్రీయ విశ్వ విద్యాలయాల్లో సీట్లు తగ్గాయి. ఉన్నత విద్యలో దళితులను పూర్తిగా దెబ్బతీయడానికి "హిందుతత్వాన్ని అంగికరిస్తేనే మీరు విశ్వవిద్యాలయాల్లో ఉండండి, లేకుంటే లేదనే" వరకు ఆరెస్సెస్ శ్రేణులు ముందుకు వెళుతున్నాయి. ఈ ఏడేళ్ల పాలనలో దళితులకు భూములు పంచలేదు. దళితులపై జరిగే అత్యాచారాల విషయంలో ఎటువంటి విచారణ లేదు. అస్పృశ్యతా నివారణ చట్టాన్ని కాక, 1989 ఎస్సీ, ఎస్టీ ప్రివెన్షన్ ఆఫ్ ఎట్రాసిటీ యాక్ట్‌ను నిర్వీర్యం చేసే సకల ప్రయత్నాలు చేస్తున్నారు. భారతదేశంలోని విశ్వవిద్యాలయాలన్నింటిలో దళిత వివక్ష ఈ ఏడుళ్లుగా కొనసాగుతుంది. అంబేద్కర్ దళిత విద్యకే ప్రధానమైన ప్రాధాన్యతను రాజ్యాంగంలో ఇచ్చారు. ఫస్ట్ కేబినెట్‌లోనే దళితులకు భూమి కొనుగోలు కోసం 20 కోట్లు కేటాయింపజేశారు. దేశంలో, వివిధ రాష్ట్రాలలో మల్టీ నేషనల్ కంపెనీలకు భూమిని ధారాదత్తం చేస్తున్నారు గానీ దళితులకు, గిరిజనులకు భూమిని పంచడం లేదు. ఇది సామాజిక, ఆర్థిక, రాజకీయ రాజ్యాంగ నిర్లక్ష్యం, దళితుల పట్ల వివక్ష వల్ల భారతదేశంలో ఉత్పత్తి పెరగడం లేదు. శ్రమ జీవిని నిర్లక్ష్యం చేసిన దేశంలో తప్పక ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దళితులు, బహుజనులు, శ్రమజీవులు వారి పిల్లలను విద్యావంతులను చేసుకునే భవిష్యత్ దర్శనంలో వాళ్ళున్నారు. అటు భూమిని ఇవ్వకుండా, ఇటు విద్యను ప్రోత్సహించకుండా, ఉద్యోగాలను పూర్తిగా రద్దు చేసి దళితుల పట్ల పూర్తిగా రాజ్యాంగ కుల వివక్ష చూపుతున్న రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు భావ దారిద్ర్యంలో ఉన్నాయి. డా. బి. ఆర్. అంబేద్కర్ ఆలోచనలతోనే రాజ్యాంగ పునరుజ్జీవన ఉద్యమం మళ్లీ విజయవంతమౌతుంది.

**డా॥ కత్తి పద్మారావు**
**దళిత ఉద్యమ నిర్మాత,**
**9849741695**

# ఆమె అనంత సాహిత్యానికి సృష్టికర్త

ఆకాశం వంగి
భూమిని తాకుతుంది
భూమి పువ్వులా వికసించింది
నక్షత్రాల మొక్కలు
కొల్లేరు సరస్సులో మొలుస్తున్నాయి
ఆ పక్షుల కుహూరావాలకు
అలలు నృత్యం చేస్తున్నాయి
ఆ చేప మింగుతున్న
నీటి బిందువుల్లో శృతి ఉంది
ఆ ఈతలో సంగీతం ఉంది
ప్రకృతంతా అనుబంధంగా ఉంది
నిజమే!
వివాదమెందుకు?
భాష రాకా?
భావము లేకా?
బాంధవ్యం కుదరకా?
సంబోధన చేయకా?
సామరస్యం లేకా ?
ఎందుకు?
అభినందనలు లేని వారి జీవితం
నిందా సహితమౌతుంది?
ఆ రాతి విగ్రహానికి సాగిలపడి
వెయ్యి దండాలు చదువుతాడు
సతిని చూసి ఈసడించుకుంటాడు
వ్యతిరిక్తాలు పెంచుకుని
వైముఖ్యుడవుతాడు
కళ్ళు కదపని శిల్పాన్ని చూసి
ఎందుకీ దండకం?
నీకు అన్నం పెట్టే అతివపై
ఎందుకు ఈ విరసం?
దేన్ని పొందుతున్నావో
దాన్ని నిరాకరిస్తున్నావు
నీ స్వరంలో నుండి
నిప్పు రవ్వలు కురుస్తున్నాయి
అవి నిన్నే దహిస్తున్నాయని
నీవు తెలుసుకోలేక పోతున్నావు
అవును!
మీరు ఎవరి దగ్గర
తల వంచి అభ్యర్థిస్తున్నారో
వారి తలలే తుంచుతున్నారు
బిందెలు బిందెలు పాలు
రాళ్లపాలు చేసే మీరు
పాలబొట్టు పుట్టుకకే
గాటు చేస్తున్నారు
మిమ్మల్ని మీరు
తెలుసుకునే వరకూ
మీరు ఓడిపోతూనే ఉంటారు
మీరు చీకటి గుహల్లో
పెద్దగా కేకలు వేస్తున్నారు
మీ శబ్దాలు మీకే వినిపిస్తున్నాయి
మీ చేతులకు పచ్చబొట్లు
నామవాచకాలుగా పొడిపించు
కుంటున్నారు
మీ గుండెల మీద మాత్రం
ఒక చిత్రం లేదు
అందుకే మీరు ఒక్కసారి
పునర్వివేచించుకోండి
మీరు కోల్పోతున్నది మిమ్మల్నే
ఎవర్నో కాదు
మిమ్మల్ని మీరు కోల్పోయాక
మీరు ఎవరిని పొందుతారు?
ఆత్మీయత



అమృత నిష్యందమైనది
తోడు జీవన గమనానికి వాహిక
మీరు తోడును నిరాకరించాక
ఎవరి హృదయ క్షేత్రంలో
శిల్పమై నిలవగలరు?
మీరు మీ మిత్ర హస్తాన్ని ఛేదిస్తున్నారు
మీరు మార్మిక ఇనుపకచ్చడాలు
వారికి కడుతున్నారు
మీ కళ్ళల్లో అనుమాన
వలయాలున్నాయి
వారి ఆప్తవాక్యానికి
మీరు భయపడుతున్నారు
స్నేహం మానవ జీవన ప్రవాహిక
స్త్రీ ఒక సౌర కుటుంబ సామూహిక
సూర్యుళ్లు, చంద్రుళ్లు
ఆమెలోనే జనిస్తారు
అవును!
ఈనాటి ఆత్మగౌరవ స్వరం ఆమె
అందుకే నిన్ను నిజాయితీతో
నిలవేస్తోంది
ఆమె బానిస కాదు
ఆమె భావోజ్వల జీవన సుస్వరం
ఆమె ప్రవహిస్తున్న నది
అందులో దాగున్న సుస్వరాలు
మాతృగర్భితమైనవి
మమతానురాగాల పూరితమైనవి
నిరాపేక్ష త్యాగపూరితమైనవి
ప్రేమపూర్విత అభియుక్తమైనవి
ఆమె ప్రతి ఉనికిలో
సంగీత గీత సాహితీ
పరిమళాలున్నాయి
ఆమె అనంత సాహిత్యానికి
సృష్టికర్త
ఆకాశం అంచుల దాకా
నడుస్తున్న విజేత.

**డా॥ కత్తి పద్మారావు**
**దళిత ఉద్యమ నిర్మాత,**
**9849741695**

## మహిళా సోదరిమనులందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు: ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చ్ తేదీ 8 ప్రజా పాలన ప్రతినిధి ఇబ్రహీంపట్నం క్యాంపు కార్యాలయం లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏం ఎల్ ఎ కార్యాలయం లో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించి మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్ లను పూల దండలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు మహిళలు అన్ని రంగాలలో రాణించేవిదంగా తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ప్రభుత్వ పతకాలను మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా రాణిస్తున్నారు అని అన్నారు. మారుతున్నా కాలాన్ని అనుగుణంగా అటు రాజకీయల్లో,ఇటూ ఉద్యోగాలల్లో,స్వయం ఉపాధిలో పురుషులకు దీటుగా రానిస్తూ తోటి మహిళలకు ఆదర్శనంగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చేర్మెన్ ఆకుల యాదగిరి మహిళ అధ్యక్షులు నల్లబోలు మమత కౌన్సిలర్ లు నీలం శ్వేతా యాచారం సుజాత మహిళ నాయకులు పర్వీన్,నీలం కల్పనా,నిరుడు మాధవి,చంద్రకళ,మరియు మండల అధ్యక్షులు బుగ్గ రాములు బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు నల్లబోలు శ్రీనివాస్ రెడ్డి ముత్యల చిన్న తదితరులు పాల్గొన్నారు..

## సర్పంచ్ అలేఖ్య అధ్వర్యంలో మహిళా దినోత్సవం



తల్లాడ, మార్చి 8 (ప్రజాపాలన న్యూస్): మండల పరిధిలోని కేశవాపురం గ్రామ సర్పంచ్ వనిగండ్ల అలేఖ్య అశోక్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మండల పంచాయతీ అధికారి శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో 100 సంవత్సరాల పూర్తి చేసుకున్న కట్టా లక్ష్మీదేవిని ఎంపిఓ శ్రీదేవి,గ్రామ సర్పంచ్ అలేఖ్య శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న మహిళలను, ఆశ వర్కర్లను,అంగన్వాడీ టీచర్ ను,పంచాయతీ మహిళా వార్డు మెంబర్లను శాలువలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సర్పంచ్ అలేఖ్య మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని,మహిళలు వంట ఇంటికే పరిమితం కాకుండా సమాజంలో ఒక ఉన్నత స్థానంలో గౌరవించబడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచి అలేఖ్య అశోక్, ఆశా వర్కర్ రజిత, అంగన్వాడి సిబ్బంది గంగమ్మ, వార్డు మెంబర్లు చిన్నంశెట్టి పద్మ, సాధం నాగమణి, పారుపల్లి అరుణ పాల్గొన్నారు.

## సర్పంచ్ మారెళ్ళ మమత ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం..



తల్లాడ, మార్చి 8 (ప్రజా పాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత ఆధ్వ ర్యంలో బుధవారం మహిళ దినోత్సవాన్ని గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రవీంద్రారెడ్డి, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి హాజరై గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమతను శాలువాలతో సన్మానించారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన సర్పంచ్ సేవలను పలువురు కొనియాడారు. అదేవిధంగా హెచ్ఎం సరోజిని, ఎంపీటీసీ గోవిందు విజయమ్మ, ఉప సర్పంచ్ గోవిందు భాగ్యమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పి.వేణు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**సర్పంచ్ మారెళ్ళ మమతకు సన్మానం..**

అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ మారేళ్ల మమతను స్కూల్ యాజమాన్యం శాలువాలతో సత్కరించారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం రమేష్, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి



శంకరపట్నం ఫిబ్రవరి 8 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపగోని బస్వయ్య ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఈ నెల 9న కరీంనగర్ లో జరిగే రేవంత్ రెడ్డి బహిరంగ సభకు మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ చిలుక మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీపిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఏనుమల రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతం కాగా గురువారము జరగబోయే సభకు శంకరపట్నం మండలం నుండి 2,500 మందితో ప్రజలు బహిరంగ సభలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల ముఖ్య నాయకులు వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## మాతృమూర్తులకు జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు




చేవెళ్ల మర్చి 8, (ప్రజా పాలన):రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల కేంద్రం మార్కెట్ యార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చేవెళ్ల మండల భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పైమీధ బేగం సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై ఎన్ ఐ ఎస్ డబ్ల్యు జెండాను మహిళలతో కలిసి ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమెరికా దేశంలో కర్మగారాల్లో పనిచేస్తున్న శ్రామిక మహిళలు ఒకరినొకరు కూడబెల్కొని సంఘటితం అయ్యారని 1845 లో 16 గంటల నుండి పది గంటలకు పని తగ్గించాలని కోరుతూ సమ్మె నెలరోజులపాటు సాగిందన్నారు. ఈ ఉద్యమాన్ని అణిచివేయాలని యాజమాన్యం ప్రయత్నించిందని తెలియజేశారు 18 57 న్యూయార్క్ నగరంలో ఆకలితో చస్తూ బతికే కన్నా పోరాటంలో చావడం మేలని భావించి బట్టల మిల్లులో పనిచేసే మహిళా కార్మికులు పెద్ద ఎత్తున సమ్మె చేసి విజయాన్ని సాధించారని ఆయన తెలియజేశారు. అనేక దేశాల్లో హక్కుల కోసం ర్యాలీలు జరిగాయి అన్నారు. అంతర్జాతీయంగా మహిళా దినోత్సవం జరపాలని 1910 ఆగస్టు 26 27 తేదీల్లో డెన్మార్క్ రాజధాని హీగన్ లో మహిళా సదస్సు జరిగింది. అని 17 దేశాల నుండి దాదాపు 100 మంది ప్రజలు హాజరయ్యారని ఆ సమావేశంలో మార్చింది మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని తీర్మానం చేయడం జరిగింది. ఆ పోరాటాల స్ఫూర్తితో నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లు బిజెపి ప్రభుత్వం పక్కన పడేసిందన్నారు నిత్యం మహిళలు ఎదుర్కొంటున్న వివక్ష అసమానతలు హింసపై పోరాటాలు చేయాలన్నారు. పరిశ్రమల్లో మహిళల పరిస్థితి దీనంగా ఉందని ఉద్యోగ భద్రత కనీస వేతనాలు లేవని వాటిపై పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు అదేవిధంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ భారతదేశంలో నిమిషానికి 16 మంది ఆడవారి పైన హత్యాచారాలు జరుగుతున్నాయంటే ఈ పాలక పక్షాలు ఏ విధంగా పనిచేస్తున్నాయో ఒకసారి అర్థం చేసుకోవాలని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత మహిళలపై దాడులు పెరిగాయని అదేవిధంగా దళితులపై దాడులు పెరిగాయని బేటి పడావో బేటి బచావో అనే నినాదం దేశంలో ఎక్కడ పనిచేస్తుందో తెలుపాలని ఆయన బిజెపి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అందుకే మహిళలందరూ ఐక్యమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాటం చేయవలసిన అవసరం ఉందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిలు వడ్ల సత్యనారాయణ జైపాల్ రెడ్డి ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ ప్రజానాట్యమనేది జిల్లా గౌరవ అధ్యక్షులు సుభాన్ రెడ్డి చేవెళ్ల సిపిఐ పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి మొయినాబాద్ మండల కార్యదర్శి శ్రీనివాస్ గండిపేట్ మండల కార్యదర్శి బాబురావు శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి మండల మహిళా సంఘం నాయకురాలు మాధవి, విజయమ్మ మీనాక్షి సాయిల్ అమ్మ అనసూయ సిపిఐ సీనియర్ నాయకులు డాక్టర్ షౌరీలు గీత పని వాళ్ళ సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ బి ఓ సి నాయకుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## 31వ వార్డులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### కౌన్సిలర్ మాలె గాయత్రి లక్ష్మణ్



వికారాబాద్ బ్యూరో 08 మార్చి ప్రజాపాలన : కుటుంబ బరువు బాధ్యతలతో పాటు సామాజికంగా నైతికంగా బాధ్యతలను కూడా చక్కబెట్టే సామర్థ్యం గల మహిళ గొప్ప చాతుర్యత కలిగినదని వికారాబాద్ మున్సిపల్ 31వ వార్డు కౌన్సిలర్ మాలే గాయత్రీ లక్ష్మణ్ అన్నారు. బుధవారం వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని శివరాం నగర్ కాలనీకి చెందిన 31వ వార్డులో మహిళా దినోత్సవ వేడుకలను వార్డు కౌన్సిలర్ మాలే గాయత్రి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కౌన్సిలర్ మాలే గాయత్రీ లక్ష్మణ్ మాట్లాడుతూ మహిళలకు ఆశలు చిన్నవే కానీ ఆశయాలు చాలా పెద్దవని స్పష్టం చేశారు. ప్రజామోదయోగ్య పనులను అకుంఠిత దీక్షతో నెరవేర్చేందుకు వెనుకాడరని గుర్తు చేశారు. మహిళలు తలుచుకుంటే కుటుంబాన్నే కాకుండా సమాజాన్ని కూడా మార్చగల శక్తి సామర్థ్యాలు మెండుగా ఉంటాయని తెలిపారు. పుట్టబోయే పిల్లలనుండి కాటికి కాళ్లు చాపే వరకు కంటి పాపల కాపాడుకునే శక్తి ఓర్పు నైపుణ్యం సహనం మహిళలకే సొంతమని చెప్పారు. సమాజోద్ధారణకు పూనుకున్న ప్రతి మహిళ తాను చేపట్టదలుచుకున్న పనులను పూర్తయ్యే వరకు పట్టు వదలని విక్రమార్కుడిలా కృషి చేస్తుందని ఘంటాపతంగా వెల్లడించారు. తన అనుకున్న ప్రతి వారిని రక్షించడంలో వారికి సేవలు అందించడంలో మహిళ అందరికంటే ముందు ఉంటుందని అన్నారు. అందర్నీ కనుపాపలా తలచి, ఆత్మీయత పంచి, తనవారి కోసం అహర్నిశలు కష్టించి, వారిని సహించి, వారి భవిష్యత్ గురించి, తన ఇంటిని నందనవనం చేసే స్త్రీ మూర్తికి పాదాభివందనం అని చెప్పారు. ఈ సందర్భంగా మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పట్టణంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



రాయికల్, మార్చి 08 (ప్రజాపాలన ప్రతినిధి):రాయికల్ పట్టణ కేంద్రంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో మరియు పట్టణకేంద్రంలో భారతీయజనతా పార్టీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి నివాసంలోను, కాంగ్రెస్ పార్టీ రాయికల్ మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక వి.ఎస్. గార్డెన్ లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పురపాలక సంఘం రాయికల్, రాజకీయ పార్టీల మహిళా మోర్చా నాయకులు పారిశుద్ధ్యకార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానం చేసారు. ఆర్పీలకు , వివిధ క్షేత్రాలలో పనిచేసి ప్రతిభ కనబరిచిన మహిళలకు ఉత్తమ మహిళలుగా పేర్కొంటూ చీరలు పంపిణీ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ హనుమాన్లు మాట్లాడుతూ మహిళలు వివిధ రంగాలలో రాణిస్తూ అభివృద్ధి సాధిస్తున్నారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాలు డాక్టర్ బోగస్ శ్రావణి మాట్లాడుతూ ప్రతి స్త్రీ ఒక ఆదిశక్తి అని ఆడవాళ్ళ ఎందులో తక్కువ కాదని ప్రతి రంగంలో ఆడవాళ్లు మగవారితో పాటు సమానంగా పోటీ పడుతున్నారని, స్త్రీలను గౌరవించడం మన భారతీయ సంస్కృతిఅని, మహిళలను అణిచివేసే ప్రయత్నం చేయకూడదని నేటి సమాజంలో స్త్రీ సమానత్వం ఎన్నో మార్పులకు వేదికైందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హనుమాన్లు, కమిషనర్ సంతోష్ కుమార్ కౌన్సిలర్లులు, మహిళా సంఘ సభ్యులు, కార్యాలయ సిబ్బంది, భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, భీమనాతి ఉమాదేవి శంకర్, ముదిగంటి ఉమాదేవి రవీందర్ రెడ్డి, సునంద, మామిడాలశోభారాణి, వందన సామల అంజలి, పట్టణకాంగ్రెస్ నాయకురాళ్లు మమత,అనురాధ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



రాయికల్, మార్చి08 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ ప్రగతి ఉన్నత పాఠశాలలో బుధవారం రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు లేనిదే ప్రపంచం లేదని మహిళలను గౌరవించుకోవటం మనందరి బాధ్యత అని, మహిళా లేకుండా సృష్టి లేదని, మహిళే ప్రపంచానికి మూలాధారం అని, ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో ముందున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ బాలె శేఖర్ కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ రాలులను అందరిని ఘనంగా సత్కరించటం జరిగింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి బాలె జయశ్రీ, డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ స్థితిని, గతిని మార్చేది స్త్రీ - స్త్రీవైద్య నిపుణులు




రాయికల్, మార్చి08 (ప్రజాపాలన ప్రతినిధి): మానవ జీవనంలో స్త్రీ యొక్క పాత్ర చాలా ప్రత్యేకమైనదని అమ్మగా, అక్కగా,చెల్లిగా, స్నేహితురాలిగా,వ్యవస్థ నిర్వాహకురాలిగా, ఇలా అనేక రకాల పాత్రలు పోషించే గొప్ప అవకాశం కేవలం మహిళకు మాత్రమే ఉందని, కావున మహిళలు తన శారీరక,మానసిక స్థితిని ఎల్లప్పుడూ కాపాడుకోవాలని ప్రభుత్వ వైద్యశాలకు చెందిన ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ హరిత, డాక్టర్ వాణి లు పేర్కొన్నారు. పట్టణంలోని విస్డం హైస్కూల్లో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివితేనే అన్ని రంగాల్లో ముందుంటారని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఎల్లప్పుడు ఆరోగ్యంగా ఉండాలంటే పాటించవలసిన నియమాల గురించి తెలిపారు. అనంతరం యూనియన్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ తిరుపాల్ నాయక్ మహిళా దినోత్సవము సందర్భంగా విస్డం స్కూల్లోని మహిళా ఉపాధ్యాయులందరికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీని ప్రోత్సహించాలని, వారికి ప్రోత్సాహకాన్ని అందిస్తే వారు ఒక మహా వృక్షం లాగా మారి ఇతరులకు నీడనివ్వడమే కాకుండా మార్గదర్శి అవుతారని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ ముత్యంపు రాజురెడ్డి మాట్లాడుతూ "యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్రదేవతాః"ఎక్కడైతే స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, అలాంటి స్త్రీని ఏడాదిలో ఒకరోజు మాత్రమే కాకుండా ప్రతినిత్యం మనం గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## భూముల కబ్జాపై అఖిలపక్ష సమావేశం



జన్నారం, మార్చ్ 08, ప్రజాపాలన: మండలంలోని అన్ని 34 గ్రామాలల్లో ఉన్న చెరువు భూముల కబ్జాపై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో అన్ని పార్టీ సంఘాల నాయకులు అఖిలపక్ష సమావేశం జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో 29 గ్రామపంచాయతీల చెరువుల భూముల అక్రమ గురించి అట్టి ఉద్దేశించి ఉన్నత అధికారులకు తెలియజేయుటకు ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి మండల చెందిన రైతులు, ప్రజాసంఘ నాయకులు, గంగపుత్ర సంఘం సభ్యులు, మత్స్య కార్మికులు గీత కార్మికులు, ఇతరులు పాల్గొన్నారు. మండలంలోని చెరువుల భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. చెరువు శిఖం భూములు కబ్జాదారుల పేరున పట్టాలు ఉన్నట్లయితే వాటిని వెంటనే కొట్టివేసి చెరువు భూములుగా ప్రకటించాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళిందర్ ఖాన్, బి.ఆర్.ఎస్ నాయకులు రాజారాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు బోర్లకుంట ప్రభుదాస్, బిజెపి నాయకులు కొండపల్లి మహేష్, నస్పూరి శ్రావణ్, నల్లపు కృష్ణ,సిపిఐ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని చెరువుల భూముల కబ్జా విషయములో మండల కమిటీ పోరాటం కమిటీ వేయడమైనదన్నారు. ఈ మండల కమిటీ కన్వీనర్ గా జిల్లా భీమయ్య కన్వీనర్లుగా సుతారి వినయ్, ముత్యం రాజన్న, దాముక కరుణాకర్, గవ్వల శ్రీకాంత్, కన్లే శ్రావణ్, బద్రి నాయక్, మామిడి విజయ్, మామిడి ఇందయ్య, భరత్ కుమార్, మూల భాస్కర్ గౌడ్, నాయక్, గట్టు మహేష్, వాసాల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు ఇవ్వడం రాజకీయ కుట్ర



వికారాబాద్ బ్యూరో 8 మార్చి ప్రజాపాలన :ఎమ్మెల్సీ కవిత పై జరుగుతున్న కుట్ర కాదు. తెలంగాణ ప్రజానీకం పై జరుగుతున్న కుట్ర. మహిళా దినోత్సవం రోజున ఒక మహిళ పై మోడీ ఈడి పనికట్టుకొని చేస్తున్న కుట్ర. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం ఆగం చెయ్యడానికి ఈ ఈడీలు, మోడీ కేడీ లు కుట్ర చేస్తున్నాయి. మహిళ దినోత్సవం రోజునే., మహిళల గొంతును నొక్కే ప్రయత్నం. తెలంగాణను అణగదొక్కే యత్నం., గొంతు నొక్కే ప్రయత్నం. రాష్ట్రం అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేక తెలంగాణ నా కుటుంబం అనుకునే కేసీఆర్ కుటుంబంపై జరుగుతున్న దాడి పై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ టిఎస్ఈడబ్ల్యూఐడిసి ఛైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సెక్రటరీ నాగేందర్ గౌడ్. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెట్టి ఆమోదించాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష పార్టీలు, మహిళా సంఘాలతో కలిసి భారత్ జాగృతి ఈనెల 10న జంతర్ మంతర్ వద్ద ఒకరోజు నిరాహార దీక్షను తలపెట్టింది. ఈ క్రమంలో మార్చ్ 9 న ఢిల్లీలో విచారణకు రావాల్సింగా ఈడి నోటీసులు జారీ చేయడం రాజకీయ కుట్రలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సెక్రటరీ నాగేందర్ గౌడ్ తెలిపారు. మంచికి చెడుకి మధ్య యుద్ధం. నీళ్లకి లిక్కర్ కి మధ్య యుద్ధం.,

## విద్యుత్ శాఖ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



మధిర ,మార్చి 8 ప్రజా పాలన ప్రతినిధి:అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మధిర విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ శాఖ మహిళ ఉద్యోగినులైన జేఏవో రాజేశ్వరి, ఈఆర్వో సిబ్బంది కుమారి, కృష్ణకుమారి లను వైరా డివిజన్ 327 విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మహిళల పురోగతితోనే దేశ అభివృద్ధి ముడిపడి ఉంటుందని, అందరూ సమానమైన హక్కులతో బాధ్యతాయుతంగా రాజ్యాంగ పరిధిలో విధులు నిర్వర్తించాలని ఈ సందర్భంగా 327 యూనియన్ అధ్యక్షులు జి నరసింహారెడ్డి గారి కోరారు. ఈ కార్యక్రమంలో జే ఏ ఓ రవివర్మ, సీనియర్ అసిస్టెంట్ రమేష్, సబ్ డివిజన్ చెరుపల్లి శ్రీధర్, లైన్ ఇన్స్పెక్టర్లు హుస్సేన్, లైన్మెన్ జమీర్, జేఎల్ఎం అర్జున్, గోపి, రమేష్, తిరుపతి, రాజేష్ తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుండాలి: ఎంపీపీ అన్నం మంగ-చిన్నన్న



లక్షెట్టిపెట్, మార్చి 08, ప్రజాపాలన: మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని ఎంపీపీ అన్నం మంగ-చిన్నన్న పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని పట్టణం లోని విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన మహిళా ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్యాతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ మంచిర్యాల జిల్లా పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మ ఆదేశాల మేరకు పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా ప్రజా ప్రతినిధులకు సన్మానం చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింత అశోక్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పింగలి రమేష్, లక్షట్ పేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆరిఫ్, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ



మధిర, మార్చి 8 ప్రజా పాలన ప్రతినిధి:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా తెలంగాణ ప్రభుత్వం నేడు రాష్ట్ర మొత్తం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగింది.అందులో భాగముగా మధిర మున్సిపాలిటీ లోని 461 సంఘాలకు 2018-19 మరియు 2019-20 సంవత్సరాలకు సంబంధించిన మూడు కోట్ల ఎనభై ఆరు లక్షల నలభై ఐదు వేల ఐదు వందల ఇరవై ఎనిమిది రూపాయల (3,86,45,528/-) వడ్డీ రాయితీని మహిళా సంఘాల లకు మంజూరీ చేయడం జరిగింది. ఈ సందర్భముగా చైర్ పర్సన్ కమీషనర్ , వార్డు కౌన్సిలర్ ల చేతుల మీదుగా చెక్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గారు, వార్డు కౌన్సిలర్ లు, మెప్మా టీఎంసీ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చ్ తేదీ 8 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి మంచాల మండలం జపాల గ్రామానికి చెందిన ఓరుగంటి పెంటమ్మ /' స్వామి గౌడ్ కి ఏఐసీసీ సభ్యులుతెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపి నియర్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును లబ్ధిదారునికి బుదవారం రోజున మర్రి నిరంజన్ రెడ్డి అందజేశారు, ఈ సందర్భంగా లబ్ధిదారుడు మాట్లాడుతూ నియోజికవర్గంలో ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటునందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు , ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి మహేష్ గౌడ్ పాల్గొన్నారు .

# రెండో రోజు కొనసాగుతున్న రైతుల నిరాహార దీక్ష

**నీటిపారుదల శాఖ డీఈ పై అగ్రహం వ్యక్తం చేసిన రైతులు**

**క్షీణిస్తున్న సర్పంచ్ మర్రి తిరుపతిరావు ఆరోగ్యం**



బోనకల్, మార్చి 08 : సాగర్ నీళ్లందక మొక్కజొన్న ఎండిపోతున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో మంగళవారం ఆళ్ళపాడు గ్రామ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, గోవిందపురం(ఏ) సర్పంచ్ భాగం శ్రీనివాసరావుతో పాటు పలు గ్రామాల రైతులు చేపట్టిన నిహార దీక్ష రెండో రోజుకు చేరుకుంది. రెండు రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న సర్పంచ్ మర్రి తిరుపతిరావు కు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా అతని ఆరోగ్యం క్షీనిస్తుందని తెలిపారు. నిరాహార దీక్షకు బుధవారం సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ రావు, పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, మాజీ ఎంపీపీ చిట్టి మోదు నాగేశ్వరరావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు పూర్తిస్థాయిలో మద్దతు ప్రకటించారు. ఇంతవరకు ఏ ఒక్క అధికారి కూడా దీక్ష శిబిరం వైపు కన్నెత్తి చూడలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాయ మాటలు చెప్పి రైతులను మభ్యపెడుతున్నారే తప్ప సరైన సమాధానం చెప్పడం లేదని నీటిపారుదల శాఖ డిఈ పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీక్ష శిబిరంలో సర్పంచులు మర్రి తిరుపతిరావు, భాగం శ్రీనివాసరావు మాట్లాడుతూ మా పంట పొలాలకు నీరు అందించండి ఎండిపోతున్న పంటలను కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు. సాగర్ ఆయకట్టు పరిధిలో మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయని, నీరు అరాకొరగా విడుదల చేయడం వల్ల బ్రాంచి కాలువలు తూములకు నీరు అందడం లేదని, జిల్లా అధికారులు వారబంది విధానం ఎత్తివేసి సాగర్ జలాలు పూర్తిస్థాయిలో సరఫరా చేయకపోవడం వల్ల ఆయకట్టు చివర భూములకు సాగునీరు అందక మొక్కజొన్న పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు.సాగర్ ఆయకట్టు కు విడుదల చేయాల్సిన నీరు విడుదల చేయాలని వారబంది విధానం ఎత్తివేసి సాగర్ జలాలు మార్చి చివరి వరకు నిరంతరాయంగా సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు. మొక్కజొన్న పంట కంకి గింజపోసుకున్నె దశలో ఉంది అని నాలుగు, ఐదు రోజుల నీరు అందకపోతే మండలంలో లక్ష ఎకరాల్లో మొక్కజొన్న దెబ్బ తింటుంది అని అన్నారు.అధికారులు అందుబాటులో లేకపోవడం, రైతులకు సాగర్ నీరు అందక నష్టపోతున్నారని,చివరి భూములకు సాగునీరు అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, లేనిచో నిరాహార దీక్షను మరింత ఉధృతం చేసి ఆందోళన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు నాయకులు పాల్గొన్నారు.

## స్టేషన్ రావినూతల ప్రజలకు త్రాగునీటి కష్టాలు

**అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదు**

బోనకల్, మార్చి 08 ప్రజా పాలన ప్రతినిధి:మండలంలోని పలుచోట్ల వేసవికి ముందే తాగునీటి ఎద్దటి నెలకొంది. గ్రామాల వైపు మిషన్ భగీరథ అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంతో నీటి కష్టాలు రెట్టింపవుతున్నాయి.మండలంలోని స్టేషన్ రావినూతల2 మారుమూల ఉంది. గత వారం రోజులుగా తాగునీటి సౌకర్యం లేక ఆ స్టేషన్ రావినూతల తీవ్ర అవస్థలు పడుతున్నారు.తాగునీటి సమస్య వేసవి కాలంలో మొదట్లోనే ఇంత తీవ్రంగా ఉంటే ఎండల తీవ్రతకు రానున్న రోజులలో ఎలా ఉండనుందోనని ప్రజలలో ఆందోళన నెలకొంది. పైప్ లైన్లు పగిలిపోయాయంటూ కాలయాపన చేస్తున్నారు తప్ప వాటికి మరమ్మత్తులు చేసి నీటి పంపిణీ చేసిన దాఖలాలు మిషన్ భగీరథ అధికారులు ఎక్కడ కూడా చేపట్టడం లేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. కనీసం మిషన్ భగీరథ ఏఈ ఫోన్ చేస్తే చేస్తాంలే అంటూ చేతులు దులుపకుంటు పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు తెలియజేస్తున్నారు..అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా వారెవ్వరూ పట్టించుకోలేదని చెబుతున్నారు.మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి స్టేషన్ రావినూతల ప్రజల త్రాగునీటి కష్టాలు తీర్చాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# జేఎస్ఎస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం..

**రాధాకృష్ణను సన్మానించిన మంత్రి పువ్వాడ..**



తల్లాడ(ఖమ్మం), మార్చి 8 (ప్రజా పాలన న్యూస్):ఖమ్మం జిల్లాలో జనశిక్షణ సంస్థాన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత స్వయం ఉపాధి శిక్షణలు టైలరింగ్,హ్యాండ్ ఎంబ్రాయిడర్,బ్యూటిషన్,జ్యూట్ బ్యాగ్స్,బ్యాంబూ ఆర్టికల్స్, కంప్యూటర్,ఎలక్ట్రికల్ మరియు ప్లంబింగ్ గత 14 ఎళ్ళ నిర్విరామంగా శిక్షణలు ఇస్తూ జిల్లాలో వేలాది మందికి జీవనోపాధి కల్పిస్తూ మహిళలు ఆర్థికంగా స్వయం శక్తితో ఎదిగేటట్లు ఈ సంస్థ ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అని ఈ శిక్షణలను ఆర్గనైజ్ చేస్తున్న జనశిక్షన్ సంస్థాన్ డైరెక్టర్ వై రాధాకృష్ణ ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమాలు ఇంత విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తున్న రిశోర్స్ పర్సన్స్ కు, స్టాఫ్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సూడా చైర్మన్ బచ్చు విజయకుమార్,నగర మేయర్ పునకొల్లు నీరజ,ఉప మేయర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నవ్య పౌండేషన్ ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు





ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 8 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం లోని నవ్య పౌండేషన్ కార్యాలయము లో మహిళా దినోత్సవం వెడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్రీరమ్య మాట్లాడుతూ మహిళల పై జరుగుతున్న లైంగిక వేధింపులు, అమానుష సంఘటనల పై ప్రభుత్వలు కఠినమైన శిక్ష లు విదించె విధంగా చట్టాలు చెయ్యలని కొరారు..మహిళల లను అతి కిరాతకంగా హింసించి హత్యలు చెస్తున్న వారిపై పాస్ట్రక్ కోర్టు ల ద్వార విచారణ జరిపి దొషులకు తొందరగా శిక్షలు పడె విధంగా కోర్టు లు చర్యలు తిసుకొవలని కోరారు.. అకాశంలొ సగము అవకాశాలలో సగము గా మహిళలు ఎదుగుతున్న ఇంక పురుష అదిక్యత సమాజములో కొనసాగుతుంది అని అన్నరు..పార్లమెంటు లొ వెంటనె మహిళ బిల్లు ప్రవెశపెట్టలని డిమాండ్ చేసారు.. అన్ని రంగాలలో మహిళల కు సమాన అవాకాషలు కల్గించలని 50% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చెసారు..బాలికల పాఠశాలలో మౌలిక సదుపాయాల కొసము ప్రత్యేకంగా 500 కోట్ల రూపాయలు కెటయించాలని అమె ప్రభుత్వానికి విప్తి చేసారు.. ఈ సందర్భంగా పౌండేషన్ ఆధ్వర్యంలో కెకు కట్ చెసి మహిళ దినోత్సవము వెడుకలు నిర్వహించారు.. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్రీమతి శ్రీ రమ్య ను పౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు...

## ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో వక్ఫ్ బోర్డ్ బాధితులకు ఇబ్బందులు



మేడిపల్లి, మార్చి 8 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో బోడుప్పల్ వక్ఫ్ బోర్డ్ బాధితులు ఇబ్బందులు పడుతున్నారనిప్రొఫెసర్ కోదండరాం అన్నారు. బోడుప్పల్ వక్ఫ్ బోర్డు బాదితుల జేఏసీ అధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 11 వ రోజుకు చెరుకున్నాయి.ఈ రిలే నిరాహారదీక్షలకు ప్రొఫెసర్ కోదండరాం సంఘీభావం తెలుపగా వారితో పాటు టీజేఎస్ రాష్ట్ర నాయకులు లక్ష్మారెడ్డి, సిటీ ప్రెసిడెంట్ నర్సయ్య , బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కె. మాధవి, స్థానిక కార్పొరేటర్లు కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, పోగుల నర్సింహా రెడ్డి మరియు కొత్త కిషోర్ గౌడ్, గోనె శ్రీనివాస్ , కూరపాటి విజయ్ కుమార్, సత్యశీల రెడ్డి , ప్రహ్లాద రెడ్డి, రవీంద్ర బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారని, మీరు భయపడాల్సిన అవసరం లేదని, మీతో పాటు మేము కలిసి ఉద్యమం చేస్తామని తెలిపారు. ఈ దీక్షలో 17 వ డివిజన్ మహిళలు మీనాక్షి, స్వరూప,విజయ,వినోద, శ్యామల,శ్రీవాణి, బృధవని, సులోచన,నర్మద,సరిత కూర్చున్నారు. వారికి జేఏసీ నాయకులు సురేష్,రాజు, శోభ , నీరజ, భావన, అంజయ్య యాదవ్, ధనంజయ రావు, విశాల్, మురళి, మహేష్ మరియు నర్సింహులు, శ్రీకాంత్ , పెద్ద సంఖ్యలో మహిళలు సంఘీభావం తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, మార్చి8 (ప్రజాపాలన ప్రతినిధి) ఉప్పల్ నియోజకవర్గం చిల్కానగర్ డివిజన్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రం వద్ద నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకల్లో ముఖ్యఅతిథిగా మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఉచిత కంప్యూటర్ శిక్షణ నేర్చుకుంటున్న మహిళలు ఆటపాటలతో సంతోషంగా గడపడం జరిగింది. ఈ సంస్కృతి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులకు మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి నగదు బహుమానం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న మహిళా మణులు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, విధిరాతను ఎదిరించి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తూ ఎందరో నారీమణులు చరిత్రలో తమకంటూ ఓ స్థానాన్ని సాధించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దాసరి కృష్ణ, బూర్గుల రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రాజ్యలక్ష్మి ,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, బొల్లం లక్ష్మణ్, ఉప్పల్ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ నరేష్, మధుసూదన్ రెడ్డి, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్, పవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో బొక్కల కంపెనీ మూసివేత

**మంచిరెడ్డి కిషన్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపిన గ్రామస్తులు**



ఇబ్రహీంపట్నం మార్చి తేదీ 8 ప్రజా పాలన ప్రతినిధి యాచారం మడలం పరిధిలోని కాలుష్యకారక కొత్తపల్లి ఆగ్రోఫీడ్స్ బొక్కల కంపెనీని మూసివేస్తున్నాం : ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. కాలుష్యాన్ని , దుర్వాసనలను వెలువరిస్తున్న కొత్తపల్లి గ్రామంలోని ఆగ్రోఫీడ్స్ బొక్కల కంపెనీని మూసివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించినట్లు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ప్రకటించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చుట్టుపక్కల గ్రామాల ప్రజల కోరికమేరకు ఈ కంపెనీ మూసివేయాలని తాను చేసిన ప్రతిపాదన మేరకు ప్రభుత్వం సానుకూలంగా ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. సత్తు వెంకటరమణారెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ , రంగారెడ్డి జిల్లా.

## చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని**



మధిర, మార్చి 8 ప్రజా పాలన ప్రతినిధి:చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అమ్మ ఫౌండేషన్ చైర్మన్ సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని డిమాండ్ చేశారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళా కాంగ్రెస్, మధిర సేవా సమితి, యూత్ కాంగ్రెస్, ముస్లిం మైనార్టీ సెల్, తదితరుల ఆధ్వర్యంలో మల్లు నందినిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ దేశంలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనలోనే సంతోషంగా ఉన్నారని ఆమె అన్నారు. మహిళలు చట్టసభలోకి రావాలంటే తప్పనిసరిగా 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ప్రస్తుత మోడీ పాలనలో ప్రజలకు భద్రత లేదన్నారు. మహిళలందరికీ ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మిరియాల రమణ గుప్తా మాజీ కౌన్సిలర్ కోన సుచరిత ధని కుమార్ దారా బాలరాజు పులిబండ్ల చిట్టిబాబు తూమాటి నవీన్ రెడ్డి, షేక్ జహంగీర్, ఎర్రా లక్ష్మణ్, అద్దంకి రవికుమార్, పారుపల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆఫీస్ నందు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



మధిర, మార్చి 8 ప్రజా పాలన ప్రతినిధి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మధిర మున్సిపల్ ఆఫీస్ నందు మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత అధ్యక్షతన కమిషనర్ అంబటి రమాదేవి అధ్వర్యంలో బుధవారం ఘనముగా నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా చైర్ పర్సన్, కమీషనర్ మాట్లాడుతూ మహిళామణులనందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరిచారు. అవని లో ప్రత్యక్ష దైవం మహిళసకలకోటి జీవరాసులకు మూలం అమ్మా... స్త్రీ లేని జీవ జాలం లేదుసృష్టికి మూలం మహిళ తల్లిగ ,చెల్లిగా మానవ జీవన గమనం లో ఓ మహత్తర శక్తి గా ఆది దేవతగాఅనుక్షణం అనునిత్యం ఓర్పు తో నేర్పుతోసహనం తో సాటి లేని వీర వనిత లా ప్రతి పురుషుడి విజయం వెనుక తనుండికుటుంబ జీవన పయనం లో ముందుండి నడిపే సాటి లేని మేటి మహిళా కదా ,పొదుపుతో అదుపు తప్పకుండా ఆర్థిక సమస్యలు రాకుండా చాక చక్యం తో కుటుంబ పోషణ లో కీలక బాగస్వామి మహిళ కదా.. అని తెలిపినారు. ఈ సందర్భముగా మహిళ వార్డు కౌన్సిలర్ లను, మెప్మా ఆర్పీ లను మహిళ శానిటేషన్ సిబ్బందికి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మొండెం లలిత, వైస్ చైర్ పర్సన్ , వార్డు కౌన్సిలర్ లు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదరణ ఫౌండేషన్ సేవలు కొనియాడిన ఎంపీపీ మొండెం లలిత



మధిర మార్చి 8 ప్రజాపాలన ప్రతినిధి: మహిళ దినోత్సవ సందర్భంగా మధిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు బుధవారం మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకరాలు ఆమె చేసే అటువంటి సేవలు గుర్తించి ఎంతో మంది నిరుపేదలకు అండగా నిలిచిన వ్యక్తి ఆకలితో అలమరిగే వాళ్లకు అన్నం పెట్టి ఒక అమ్మలా సేవలందించిన నిస్సి ని ఎంపీపీ మొండెం లలిత వారి సేవలు కొనియాడి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాసన మండలిలో ప్రశ్నించే గళాన్ని గెలిపిద్దాం...!

**బిజెపి పట్టణ ఇంచార్జ్ మరాఠి శివప్రసాద్**



వికారాబాద్ బ్యూరో 08 మార్చి ప్రజాపాలన :ఉమ్మడి మహబూబ్ నగర్ -రంగారెడ్డి హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవిఎన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని బిజెపి పట్టణ ఇంచార్జ్ మరాఠి శివప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఏవిఎన్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ప్రచారం చేసిన బిజెపి పట్టణ ఇంచార్జ్ మరాఠి శివప్రసాద్. పోలింగ్ తేది 13 మార్చి 2023 సోమవారం. సమయం : ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగుతుందన్నారు.

# ఆర్థిక క్రమశిక్షణతో స్వయం సహాయక సంఘాల ఆర్థిక అభివృద్ధి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**





మంచిర్యాల బ్యూరో, మార్చ్ 8, ప్రజాపాలన : ఆర్థిక క్రమశిక్షణతో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని భీమ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ పి. గౌతమి, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. శేషాద్రితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలు ప్రభుత్వం నుంచి పొందిన రుణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. పొందిన రుణాన్ని వృధా ఖర్చులు చేయకుండా ఆర్థిక లాభాల బాటలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఆర్థిక స్వావలంబన పొందాలని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అభివృద్ధి చెందడం, స్వశక్తితో ఎదిగేందుకు ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను ప్రారంభించడం జరిగిందని, పథకం ప్రారంభంలో లక్ష రూపాయలు క్రుణంగా అందించడం జరిగిందని , ప్రస్తుతం 20 లక్షల రూపాయలను అందించేలా స్వయం సహాయక సంఘాల అభివృద్ధి జరిగిందని తెలిపారు. సంఘాల సభ్యులు తాము పొందిన రుణాలను సకాలంలో చెల్లించడం జరుగుతుందని, ఆర్థిక క్రమశిక్షణ పాటించడం చాలా సంతోషంగా ఉందని, ఈ ప్రక్రియ ద్వారా తిరిగి రుణం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం 2018-19, 2019-20 సంవత్సరాలలో ఆర్థిక అభివృద్ధి జరిగిందని, జిల్లాలో 8 వేల 290 గ్రూపులకు 12 కోట్ల 60 లక్షల రూపాయలు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని, సంబంధిత ప్రొసీడింగ్స్ ఆయా సంఘాలకు అందించడంతో పాటు రుణం సొమ్మును వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రుణం పొందినవారు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని, పొందిన రుణాన్ని కార్యచరణ రూపొందించుకొని ప్రణాళికబద్ధంగా వినియోగించుకోవాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రూపురేఖలు మారిన మధిర నియోజక వర్గం

**జిల్లా తొలి మంత్రిని అందించినఘనత మధిరదే**




మధిర మార్చి 8 (ప్రజాపాలన ప్రతినిధి ) వ్యవసాయఆధారితప్రాంతమైన మధిరనియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అతి సమీపంలో మధిర నియోజకవర్గం లోని పలు గ్రామాలు సరిహద్దుగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి 70 కిలోమీటర్ల దూరంలో, ఖమ్మం జిల్లా ప్రధాన కేంద్రం ఖమ్మం పట్టణానికి 60 కిలోమీటర్ల దూరంలో మధిర పట్టణం ఉంది. మధిర ప్రాంతం మీదుగా జాతీయ రైల్వే లైన్ ఉంది. మధిరనియోజకవర్గం నేపథ్యంఖమ్మం జిల్లా ఏర్పడక ముందు పూర్వపు వరంగల్ జిల్లాలో అతిపెద్ద తాలూకా కేంద్రంగా మధిర ఉంది. 1953 అక్టోబర్ 1న ఖమ్మం జిల్లా ఏర్పడిన తర్వాత కూడా మధిర అతిపెద్ద తాలూకా కేంద్రంగా ఉంది. 1952లో మధిర నియోజకవర్గం 84 గ్రామాలతో కలిసి ఏర్పడింది. మండల వ్యవస్థ ఏర్పడిన తర్వాత మధిర నియోజకవర్గంలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్, వైరా తల్లాడ మండలాలు ఉన్నాయి. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో మధిర నియోజకవర్గ నుండి వైరా తల్లాడ మండలాలు వేరు కాగా, కొత్తగా చింతకాని ముదిగొండ మండలాలు చేరాయి. పెరిగిన విద్యా సౌకర్యాలుమధిర పట్టణంలో రైతులకు లాభసాటి విత్తనాలను అందించేందుకు 1945లో 40 ఎకరాల్లో వ్యవసాయ పరిశోధన స్థానాన్ని ఏర్పాటు చేశారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా 1958లో ప్రభుత్వం బేసిక్ ట్రైనింగ్ స్కూల్ ఏర్పాటు చేసింది. దీనిలో శిక్షణ పూర్తి చేసిన వారు అనేకమందిఉపాధ్యాయులుగా పనిచేశారు. ఆ తర్వాత దీనిని డైట్ కాలేజీగా పేరు మార్చి 1978లో ఖమ్మం కు తరలించారు. మధిరలో ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలతో పాటు వ్యవసాయ పాలిటెక్నికల్ కళాశాల ఉన్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశారు. ప్రైవేటు రంగంలో సుశీల, భరత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బీఈడీ, టిటిసి కళాశాలలు ఏర్పాటు చేశారు. నాగేంద్ర ఐటిఐ.

## అవనిలో సగం ఆకాశంలో సగం మహిళా మణులు

**ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ స్రవంతి**





బోనకల్: అవనిలో సగం..ఆకాశంలో సగం.. అన్నింటా సగం అయిన మహిళలకు ఎటువంటి హక్కులు ఉండేవికావు అని బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య రాలు డాక్టర్ స్రవంతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పురుషాధ్యికత నుంచి స్త్రీలకు స్వేచ్ఛ, ఆర్థిక, రాజకీయ సమానత్వానికి చట్టాలు తీసుకొచ్చినా ఇంకా పోరాటాలు చేయక తప్పడం లేదని, ఎన్ని చట్టాలు వచ్చినా మహిళలమీద అఘాయిత్యాలకు అడ్డుకట్ట పడటంలేదు. ఈ మహిళా దినోత్సవం ఇప్పుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నా మనీ ఆమె అన్నారు. మహిళల పోరాటంలోంచి కార్మిక ఉద్యమం నుంచి పుట్టిందీ మహిళా దినోత్సవం..మహిళలు తమ బాధలు, సమస్యలను చర్చించుకోవడానికి, నలుగురితో పంచుకోవడానికి ఒక రోజు ఉండాలని నిర్ణయించారు మహిళలు. ఆ రోజును మహిళా దినోత్సవంగా ప్రకటించారు. జాతీయ మహిళా దినోత్సవాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలని,మహిళలు తమ వ్యక్తిత్వాన్ని కాపాడుకోవడానికి, హక్కుల సాధనకు ఎన్నో పోరాటాలను ఒక్కో దేశంలో ఒక్కో పద్దతిలో చేశారు. కానీ ఎవరు ఎటువంటి పద్ధతిలో పోరాటాలు చేసినా అవన్నీ మహిళల హక్కుల కోసమే జరిగాయ అని అన్నారు. అనంతరం ఉత్తమ సేవలందించిన బోనకల్, కలకోట సెక్టార్ల సిస్టర్లు నవనీత , తిరుపతమ్మలకు అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా ఆశాలు, ఏఎన్ఎం లు, నర్సులు అందరూ కలిసి డిప్యూటీ తాసిల్దార్ శ్వేత, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ స్రవంతి లకు వీరందరూ కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్, డిప్యూటీ తాసిల్దార్ సంగ్ శ్వేత, ఎంపీ ఓ సుబ్రహ్మణ్య శాస్త్రి,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ స్రవంతి, బోనకల్ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, గిర్ధవర్ గుగులోత్ లక్ష్మణ్, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, మండల ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



ఎర్రుపాలెం మార్చి 8 ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక టీఆర్ఎస్ పార్టీ ఆఫీసు నందు బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాని ఘనంగా నిర్వహించినారు. ముందుగా కేక్ కట్ చేసి మహిళలకు ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. అనంతరం మహిళా ప్రజాప్రతినిధులకు మహిళా నాయకులకు ఘనంగా సన్మానించినారు. ఎంపీపీ శ్రీమతి దేవరకొండ శిరీష కి, సర్పంచ్ ఎర్రమల రేణుక కి , సర్పంచ్ భూక్య నాగమణి కి, ఎంపీటీసీ మెండిగుద్దల అప్పమ్మ కి, మహిళా మండలి అధ్యక్షురాలు పులి శిరీషకి ,ప్రధాన కార్యదర్శి తోమ్మంద్రు సరోజినీకి, మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ , మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు , వైసిపి సురనేని రామకోటీశ్వర రావు ,ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు ,ఎంపీటీసీ షేక్ మస్తాన్ వలి, ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు , సర్పంచ్ పురుషోత్తం రాజు, యువజన అధ్యక్షులు కొండెపాటి సాంబశివరావు లకు శాల్వా లు కప్పి ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రమల విజయభాస్కర్ రెడ్డి, గుర్రాల పుల్లారెడ్డి , టౌన్ పార్ట్ అధ్యక్షులు చిన్నం రాము, బుచ్చిరెడ్డిపాలెం గ్రామం ఎర్రమల కృష్ణారెడ్డి , బనిగండ్లపాడు గ్రామ శాఖ అధ్యక్షులు రామిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మాజీ షేక్ హుస్సేన్, ఎర్రుపాలెం టౌన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ , ఎర్రుపాలెం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీపాల శెట్టి తిరుపతిరావు , ఆకుల నాగేశ్వరావు, దేవరకొండ చిరంజీవి ,మేండిగుద్దల వెంకయ్య, మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇనపనూరి భాస్కర రామ్, దేని వెంకయ్య వెంకటేశ్వరరావు , వెంకట్ తోటపల్లి బాలరాజు, పల్లె కంటి సుబ్బారావు, నంద్రురు రాంబాబు, పులి నాగయ్య ,సగ్గుర్తి వెంకటరత్నం , నల్లమోతు దానయ్య ,మండల నాయకులు నంద్రు రవి ,కత్తి రవి తదితరులు పాల్గొన్నారు.

## సేవ మూర్తికి ఘన సన్మానం

**ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సిహారిని ఘనంగా సన్మానించిన నిహాల్ శీను**



మధిర, మార్చి 8 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణ పరిధిలో సుశీల డిగ్రీ కాలేజ్ నందుగల ఆదరణ సేవా ఫౌండేషన్ నిస్సి హారిణి గారిని మహిళా దినోత్సవ సందర్భంగా వారి సేవలు కొనియాడి ఘనంగా సన్మానించిన మధిర నిహాల్ ల్యాబ్ నిహాల్ నర్సరీ అధినేత శ్రీనివాస్ వారు మాట్లాడుతూ మీరు ఇటువంటి సేవలు మరెన్నో చేయాలని మహిళలలో ఆణిముత్యం లాంటి వారు మీలాంటి గొప్ప వ్యక్తికి నేను సన్మానించడం నాకు ఎంత గర్వకరంగా ఉందని కొనిఆడారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు



మధిర మార్చి 8 ప్రజా పాలన ప్రతినిధి: బిఆర్ఎస్ పార్టీ మధిర కార్యాలయంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం డైరెక్టర్ జ్యోతి ఆర్కే ని పలువురు ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఎన్నో మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ ఎంతోమంది అనాధలకు అమ్మగా అనాథ ఆశ్రమం నిర్వహిస్తూ ఎవరు చేయలేని మహోన్నతమైన సేవ నిర్వహిస్తున్న మరో మదర్ తెరిసా దోర్నాల జ్యోతి ఆర్కే ని సన్మానించుకోవటం గర్వంగా ఉంది అంటూ పలువురు ప్రజా ప్రతినిధులు ప్రశంసల జల్లు కురిపించారు.. ఈ సందర్భంగా మధిర పట్టణ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలు

మధిర ,మార్చి 8 ప్రజా పాలన ప్రతినిధి:బుధవారం అంతర్జాతీయ



మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులు మహిళా టీచర్స్ కు ఘనంగా స్వాగతం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులందరూ ఉమెన్స్ డే అనే ఆకృతిలో కూర్చుని మహిళా టీచర్లను స్వాగతించిన తర్వాత మహిళా టీచర్లకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి స్కూలు కరస్పాండెంట్ బి. అంజన్ బాబు, మరియు ప్రిన్సిపల్ బి. శ్రీనివాసరావు మరియు డైరెక్టర్ చందు, వెంకటనారాయణ ఆధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రొమాంటిక్ జోడీ క్రేజీ మూవీ పరిస్థితి ఏంటి?



బ్రహ్మాస్త్ర సినిమాతో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న రణబీర్ కపూర్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తూనే ఉన్నాడు. తాజాగా ఈయన నటించిన తు ఝూటీ మైన్ మక్కర్ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హోలీ సందర్భంగా విడుదల అయిన ఈ సినిమా ఫలితం ఏంటి అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. బాలీవుడ్ లో పఠాన్ సినిమా తర్వాత వచ్చిన స్టార్ హీరో సినిమా ఇదే అవ్వడంతో ఫలితం.. కలెక్షన్స్ విషయంలో కూడా ఇండస్ట్రీ వర్గాల దృష్టి ఉంది. పఠాన్ సినిమా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లను సాధించిన విషయం తెల్సిందే. ఆ సినిమా స్థాయిలో కాకున్నా తు ఝూటీ మైన్ మక్కర్ సినిమా కూడా భారీ విజయాన్ని సొంతం చేసుకుంటుందనే నమ్మకంను ప్రతి ఒక్కరు వ్యక్తం చేస్తున్నారు. లవర్ బాయ్ రణబీర్ కపూర్ కు జోడీగా ఈ సినిమా లో శ్రద్ధా కపూర్ హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాలోని ఒక పాటను ఆ మధ్య విడుదల చేయడం జరిగింది. ఆ పాటలో శ్రద్ధా కపూర్ యొక్క అందాల ఆరబోత ముఖ్యంగా బికినీ అందాలకు నెటిజన్స్ ఫిదా అయ్యారు. రొమాంటిక్ జోడీ అంటూ రణబీర్ కపూర్ మరియు శ్రద్ధా కపూర్ ల జోడీకి పేరు దక్కింది. హోలీ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన తు ఝూటీ మైన్ మక్కర్ సినిమా కు అడ్వాన్స్ బుకింగ్ ద్వారా లక్ష టికెట్లు అమ్ముడు పోయినట్లుగా ప్రముఖ మల్టీ ప్లెక్స్ పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఆ మల్టీప్లెక్స్ చైన్ థియేటర్ల లో ఈ సినిమాను స్క్రీనింగ్ చేస్తున్నారు. అడ్వాన్స్ బుకింగ్ భారీగా నమోదు అయినా భారీగా కలెక్షన్స్ నమోదు అవ్వాలంటే మాత్రం కచ్చితంగా సినిమాకు పాజిటివ్ టాక్ రావాలి.. హిట్ అంటూ రివ్యూలు వచ్చినప్పుడు మాత్రమే భారీ వసూళ్లు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా బాక్సాఫీస్ ఫలితం ఏంటీ అనేది ఒకటి రెండు రోజుల్లోనే క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## ఐకాన్ స్టార్ తో లేడీ పవర్ స్టార్ పై క్లారిటీ.!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా మన టాలీవుడ్ క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం "పుష్ప 2" కోసం తెలిసిందే. దీనికి ముందు వచ్చిన చిత్రం పార్ట్ 1 పాన్ ఇండియా లెవెల్లో భారీ హిట్ కాగా నెక్స్ట్ అయితే ప్లాన్ చేసిన సీక్వెల్ పై మరిన్ని అంచనాలు నెలకొన్నాయి. అయితే నెక్స్ట్ పార్ట్ లో పలు ఇంట్రెస్టింగ్ మార్పులు కూడా ఉంటాయని బజ్ ఉన్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా లేడీ పవర్ స్టార్ సాయి పల్లవి కూడా ఈ సినిమాలో భాగం అవుతుంది అని కొన్ని రూమర్స్ నిన్నటి నుంచి స్టార్ట్ అయ్యాయి. అయితే ఈ రూమర్స్ ఇప్పుడు క్లారిటీ తెలుస్తుంది. ఈ సినిమాలో సాయి పల్లవి భాగస్వామ్యం అయ్యిందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలుస్తుంది. ప్రస్తుతానికి ఇవన్నీ అవాస్తవం అని నయా టాక్. ఇక ఈ చిత్రానికి అయితే దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా ప్రస్తుతం ఫహద్ పై సీన్స్ ని మేకర్స్ తెరకెక్కిస్తున్నారు. అలాగే మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో ఈ సినిమా ని నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.

# తమిళ్ కల్ట్ డైరెక్టర్ తో.. యంగ్ టైగర్ సినిమా.. నిజమెంత?



టాలీవుడ్ అగ్ర నటుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ గురించి తెలుగు సినీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. 2001లో నిన్ను చూడాలని సినిమా ద్వారా హీరోగా పరిచయం అయిన ఈయన.. తన అందం అభినయంతో వరుస ఆఫర్లు దక్కించుకున్నాడు. అదిరిపోయే సినిమాలు చేసి అందరి చేత శభాష్ అనిపించుకున్నాడు. ఆది స్టూడెంట్ నెంబర్ వన్ అల్లరి రాముడు సింహాద్రి రాఖీ యమదొంగ బృందావనం జనతా గ్యారేజ్ అరవింద సమేత వంటి బ్లాక్ బస్టర్ హిట్టు చిత్రాల్లో నటించి మెప్పించారు. దర్శకధీరుడు రాజమౌళితో ఆర్ఆర్ఆర్ సినిమా చేసి అనేక రికార్డులను సృష్టించాడు. అయితే ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత చాలా గ్యాప్ తీసుకున్న ఆయన.. దర్శకుడు కొరటాల శివతో ఓ సినిమా చేస్తున్నారు. జూనియర్ ఎన్టీఆర్ కు ఇది 30వ చిత్రం కావడంతో ఎన్టీఆర్ 30 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. దీని తర్వాత తారక్ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తో మరో సినిమా మొదలు కాబోతుంది. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఎన్టీఆర్ 31 చిత్రాన్ని తెలుగు కన్నడ భాషల్లో ఏక కాలంలో తెరకెక్కించేందుకు నీల్ ప్లాన్ చేస్తున్నారట. ఈ క్రమంలోనే జూనియర్ ఎన్టీఆర్ మరో సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. తమిళ కల్ట్ డైరెక్టర్ వెట్రిమారన్తో కలిసి తారక్ పని చేస్తారని గత కొన్ని రోజులుగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గత ఏడాది హైదరాబాద్లో వీరిద్దరూ కలిసి మాట్లాడుకున్నప్పటి నుంచి ఈ వార్తలు వస్తున్నాయి. అంతే కాదు ఇందుకు సంబంధించిన కథ పూర్తి కాలేదని.. మొత్తం పూర్తయితే దీన్ని ప్రకటిస్తారని కూడా చాలా మంది చెప్పారు. మరికొంత మంది అయితే హీరో ధనుష్ కూడా ఈ ప్రాజెక్టులో భాగం అవుతారని వెల్లడించారు. డఅయితే ఇదంతా అబద్ధమే. మిస్టర్ జూనియర్ ఎన్టీఆర్ – మిస్టర్ ధనుష్ – మిస్టర్ వెట్రిమారన్ కాంబోలో ఎలాంటి సినిమా రావట్లేదు. వీరి కాంబోలో సినిమా వస్తుందని వచ్చే వార్తలన్నీ పుకార్లే. ఇందుకు సంబంధించిన వార్తలు ఇంకా ఎన్ని వచ్చిన మీరు నమ్మొద్దు. ఏదో క్యాజువల్ ఓ డైరెక్టర్ హీరో కలిసినంత మాత్రానా వారి కాంబోలో సినిమా వస్తున్నట్లు కాదని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ కొరటాల శివతో ఎన్టీఆర్ 30 సినిమా షూటింగ్ లో చాలా బిజీగా ఉన్నారు. ఈ చిత్రాన్ని 2024 వేసవిలో విడుదల చేయనున్నట్లు ఇప్పటికే చిత్ర బృందం ప్రకటించింది.

# "దసరా"..ముంబై లో నానికి అదిరే వెల్కమ్.!



నాచురల్ స్టార్ హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన లేటెస్ట్ మాస్ మసాలా ఎంటర్టైనర్ చిత్రం "దసరా". అంతకంతకు మంచి హైప్ ని సెట్ చేసుకున్న ఈ చిత్రం నాని నుంచి మొదటి పాన్ ఇండియా సినిమాగా రానుంది. ఆల్రెడీ టీజర్ మరియు సాంగ్స్ కి మంచి రెస్పాన్స్ అన్ని భాషల్లో రాగా ఈ సినిమా హిందీ మార్కెట్ వసూళ్లు కూడా ఆసక్తిగా మారాయి. అయితే నాని ఈ సినిమా హిందీ ప్రమోషన్స్ నిమిత్తం ముంబై వెళ్లగా అక్కడైతే తనకి సాలిడ్ వెల్కమ్ ఆడియెన్స్ నుంచి దక్కింది. మరి అక్కడ యూత్ తో అయితే నాని ఈ పండుగ సెలెబ్రేషన్స్ లో పాల్గొనగా ఆ వేడుకల్లో తన దసరా సినిమా ప్రమోషన్స్ ని తాను చేసాడు. దీనికి సంబంధించి ఇంట్రెస్టింగ్ వీడియో ని కూడా నాని షేర్ చేయగా ఇది వైరల్ గా మారింది. మొత్తానికి అయితే హిందీ ఆడియెన్స్ నుంచి కూడా దసరా కి మంచి ఓపెనింగ్స్ దక్కే లాగానే అనిపిస్తున్నాయి. మరి వరల్డ్ వైడ్ ధరణి గాడి ర్యాంపేజ్ ఎలా ఉంటుందో తెలియాలి అంటే ఈ మార్చ్ 30 వరకు ఆగాల్సిందే.


# మరో స్టార్ హీరో సినిమాలో శ్రీకాంత్ ..!



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ దర్శకుడు కొరటాల శివ సూపర్ డూపర్ బ్లాక్ బస్టర్ కాంబినేషన్. గతంలో జనతా గ్యారేజ్ వంటి సూపర్ డూపర్ హిట్టు కొట్టిన ఈ కాంబో మరోసారి సందడి చేయబోయేందుకు వస్తుంది. అయితే జూనియర్ ఎన్టీఆర్ కు ఇది 30వ సినిమా కావడంతో దీనికి ఎన్టీఆర్ 30 అనే వర్కింగ్ టైటిల్ పెట్టారు. అయితే ఈ సినిమాకు సంబంధించిన ఓ లేటెస్ట్ అప్ డేట్ ఇప్పుడు బయటకు వచ్చింది. అదేంటంటే..!ఎన్టీఆర్ 30 సినిమాలో తాజాగా టాలీవుడ్ సీనియర్ హీరో శ్రీకాంత్ కూడా నటించబోతున్నారని సమాచారం. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించక పోయినప్పటికీ.. శ్రీకాంత్ కీలక పాత్రలో కనిపించడం ఖాయమని అంతా అంటున్నారు. ఇటీవలే హీరో శ్రీకాంత్ వారసుడు చిత్రంలో కనిపించి మెప్పించారు. హీరో విజయ్ దళపతిగా అన్నగా చేసి అద్భుతమైన హావభావాల్ని అన్నా చెల్లెల్ల మధ్య ప్రేమని పండించాడు. అంతేకాకుండా ఈ చిత్రంలో జూనియర్ ఎన్టీఆర్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటించబోతున్నట్లు చిత్ర బృందం ఇప్పటికే తెలిపింది. అలాగే బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ ఈ చిత్రంలో విలన్ పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ సినిమా ఓ కల్పిత దీవి. పోర్టు నేపథ్యంలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు డైరెక్టర్ కొరటాల శివ. కథా నేపథ్యం ఈ ట్వంటీ యెత్ సెంచరీ కాదని సమాచారం. సెమీ పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ సెలెక్ట్ చేశారట డైరెక్టర్. అంతేకాకుండా హైదరాబాద్ లో ఈ చిత్రం కోసం భారీ సెట్ కూడా వేస్తున్నారట. భాగ్య నగరంలో కొంత ఆ తర్వాత ఏపీలోని విశాఖ గోవా ఏరియాల్లో మరికొంత షూటింగ్ చేయాలని ప్లాన్ చేశారట. వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువగా ఉంటుందని సీజీ అవసరం అయ్యే సన్నివేశాలను ముందుగానే షూట్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అలాగే ఈ సినిమా పూర్తి అయిన తర్వాతే జూనియర్ ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ సినిమా మొదలు కాబోతుంది. వీరిద్దరి కాంబోలో రాబోతున్న ఎన్టీఆర్ 31 చిత్రాన్ని తెలుగు కన్నడ భాషల్లో ఏక కాలంలో తెరకెక్కించేందుకు నీల్ ప్లాన్ చేస్తున్నారట. జూనియర్ ఎన్టీఆర్ 30 సినిమా పూర్తయిన తర్వాతే ఈ చిత్రాన్ని ప్రారంభిస్తారనే టాక్ వినిపిస్తోంది.

## హిందీలో స్ట్రీమింగ్ కి వచ్చేసిన విజయ్ లేటెస్ట్ మూవీ!

టాలీవుడ్ దర్శకుడు వంశీ పైడిపల్లి, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కలిసి వరిసు రూపంలో భారీ విజయాన్ని అందుకున్నారు. ఈ సంక్రాంతి బిగ్గీలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న కథానాయికగా నటించింది. ఈ చిత్రం ఇప్పటికే అమెజాన్ ప్రైమ్ వీడియోలో డిజిటల్ ప్రీమియర్ గా అరంగేట్రం చేసింది. అన్ని ప్రధాన దక్షిణ భారతీయ భాషలలో ప్రసారం చేయడానికి అందుబాటులో ఉంది. ఇప్పుడు, తాజా అప్డేట్ ఏమిటంటే, అమెజాన్ ప్రైమ్ వీడియో సినిమా యొక్క హిందీ వెర్షన్‌ను ఈరోజు నుండి తన ప్లాట్‌ఫారమ్‌లో ప్రసారం చేయడానికి అందుబాటులోకి తెచ్చింది. దిల్ రాజు నిర్మించిన ఈ బిగ్గీలో జయసుధ, ప్రకాష్ రాజ్, శరత్ కుమార్, శ్రీకాంత్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ ఎస్ సంగీతం అందించారు.





స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB | SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989